
సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 జనవరి 2018
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల



యువత ఉద్యోగ సృష్టికర్తలవ్వాలి!

## లక్ష్మణ్ పర్యటనతో వనపర్తి, గద్వాల జిల్లాల్లో నూతనోత్సాహం

# Swamy Vivekananda Seva Samithi Education Trust

**Since 1988**

## HINDU PUBLIC SCHOOL

**Affiliated to CBSE**

SANATHNAGAR, HYDERABAD-18.Phone:04023704355,23711185

E-mail ID : hindu_pschool88@yahoo.com

Visit us : www.hindupublicschool.com



28 Years of Quality Education

✦ Affiliated to CBSE ✦ NCC (Boys & Girls) ✦ABACUS ✦ IIT✦YOGA ✦ DANCE ✦ MUSIC ✦ KARATE ✦ ART & CRAFT ✦ SPORTS

## HINDU TECHNO SCHOOL

**Regd. by Govt. of Telangana**

APHB Colony, Opp. IDPL Colony, Chintal, HYDERABAD – 18

Phone : 040 – 23721122, 23079869

E-mail ID : hindutechno1@gmail.com

Vist us : www.hindutechnoschool.com



Building Firm Foundation for Bright Future

✦YOGA ✦ DANCE ✦ KARATE ✦ ART & CRAFT ✦SPORTS

## HINDU JUNIOR COLLEGE FOR GIRLS
## HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN

Near Hanuman Devastanam, Sanath Nagar, Hyderabad – 18. Phone : 040 – 65505981

Visit us : www.hinducollegeforwomen.com

Courses Offered for INTERMEDIATE **M.P.C. - Bi.P.C - M.E.C. - C.E.C.**

**B.Sc.**
- *Maths, Physics, Computer Science
- *Maths, Statistics, Computer Science
- *Maths, Chemistry, Computer Science
- *Maths, Electronics & Computer Science
- *Micro Biology, Chemistry, Computer Application
- *Micro Biology, Bio-Technology, Chemistry



**B.Com.** * Regular * Computers

**M.Com,M.Sc.** ✦ Computer Science * Organic Chemistry

**B. Shyam Sunder Goud**
B.Com., L.L.B.
**Managing Trustee**
Swamy Vivekananda Seva Samithi Education Trust



CO-EDN. ESTD : 1993

# JAGRUTI
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University) www.jagruthi.ac.in
PADMASHALI BHAVAN, BLOOD BANK'S OPP. LANE, RAJMOHALLA,
NARAYANAGUDA, HYDERABAD - 500 029.

## ADMISSIONS NOTIFICATIONS

Courses Offered

**B.Sc.**

1. Maths, Physics & Computer Science (M.P.Cs)
2. Maths, Statistics & Computer Science (M.S.Cs)
3. Maths, Electronics & Computer Science (M.E.Cs)
4. Maths, Electronics & Computer Applications (M.E.C.A)
5. Maths, Physics & Chemistry (M.P.C)

**B.Com.** General, Computer Application, Hons.

**B.B.A**

**M.S.c.** Computer Science, Mathematics, Electronics

final year students (UG&PG) have been placed in M.N.C's through placement cell for

జాగృతి డిగ్రీ & పి.జి. కళాశాల

Ph : 040-24751451, 24751670, 24761554, principal@jagruthi.ac.in

Few Seats are available in B.Sc. & B.Com. for II & III year

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:05 | 25 జనవరి 2018


ఈ సంచికలో...


- ప్రజాబలంతో రాజ్యాంగ ధర్మ ప్రతిష్ఠాపన జరగాలి! ... 05
- మేడారం జాతరకు బిజెపి ఆహ్వానం ... 06
- సాయిలు కుటుంబానికి న్యాయం చేయాలి! ... 07
- జర్నలిస్టులను మోసం చేసిన కేసీఆర్ ... 08
- బీసీ సమస్యలపై బిజెపి గళం ... 09
- లక్ష్మణ్ పర్యటనతో వనపర్తి, గద్వాల జిల్లాలో నూతనోత్సాహం ... 11
- ఉద్యోగాల భర్తీ కోసం పోరాడుతాం! ... 12
- గద్వాలపై టీఆర్ఎస్ నిర్లక్ష్యం బాధాకరం ... 13
- హజ్ సబ్సిడీ తొలగింపు:ముస్లిం సంక్షేమం దిశగా బలమైన అడుగు ... 15
- తలాక్‌పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ... 16
- యువత ఉద్యోగాల సృష్టికర్తలవ్వాలి! ... 18
- స్వామి వివేకానంద:నిత్యచైతన్య దీప్తి ... 20
- సంస్కృతి సర్వోన్నతం ... 21
- విజయరాజేసింధియా:గొప్ప జాతీయతావాది ... 22
- చదువుల తల్లికి అసాం బిజెపి ప్రభుత్వ నీరాజనం ... 23
- రాజ్యం కూడా కుటుంబంవలే ఒక సంస్థే! ... 24
- ఎన్నికల బాండ్లు: విరాళాల సేకరణలో పారదర్శకత ... 25
- సమైక్యమై సాధించడమే మోదీ విధానం ... 26
- పంచాయతీలకు పరోక్ష ఎన్నికలా..!? ... 27
- తెలంగాణలో ఉనికి కోసం వామపక్షాల పాట్లు! ... 28
- టీఆర్ఎస్ పాలనలో దళితుల అణిచివేత ... 31
- నెతన్యాహు పర్యటన: భారత్ దౌత్య సాఫల్యానికి నిలువెత్తు నిదర్శనం ... 33



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


# సంపాదకీయం



## ప్రజాబలంతో రాజ్యాంగ ధర్మ ప్రతిష్ఠాపన జరగాలి!

భారత రాజ్యాంగమే మనకు ఆచరణీయ, అనుసరణీయ ధర్మగ్రంథం అని మన ప్రధాని మోదీ నొక్కి వక్కాణించిన రాజ్యాంగం అవతరించి ఈ జనవరి 26కు 68సంవత్సరాలు పూర్తవుతాయి. మన రాజ్యాంగం తొలినాటి చరిత్రను, అసలు ప్రతిని పరిచయం చేస్తూ కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర ప్రసాద్ ఒక సమావేశంలో ఇటీవల వెలిబుచ్చిన అభిప్రాయాలు, దేశ పౌరులు తెలుసుకోదగినవి.

రాజ్యాంగం అంటే కేవలం కొన్ని అక్షరాల కూర్పు అయిన ఒక పుస్తకం మాత్రమేనా! దాని వెనుక మన జాతి సంస్కృతి, వారసత్వాలకు సంబంధించిన స్ఫూర్తి, ప్రేరణ అవసరం కదా! అని రాజ్యాంగ నిర్మాతలైన మన పెద్దలు భావించారు. ఆమోదించడానికి సిద్ధంగా ఉన్న రాజ్యాంగ ప్రతి ఒక దాన్ని ప్రముఖ బెంగాలీ చిత్రకారుడు నందలాల్ బోస్‌కు అప్పగించి, తమ మనోభీష్టాన్ని వెల్లడించారు పెద్దలు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా చిత్రాలను గీసి అప్పగించారాయన. ఆ చిత్రాలతో కూడిన అసలు ప్రతిని ఆమోదిస్తూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, భోగరాజు పట్టాభి సీతారామయ్య, బాబూ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్యామప్రసాద్ ముఖర్జీ, ఫిరోజ్ గాంధీ తదితర పెద్దలంతా దానిపై సంతకాలు చేశారు. పార్లమెంటుకు తొలిసారి ఎన్నికైన సభ్యులకు చిత్రాలతో కూడిన ఆ అసలు ప్రతి కాపీని ఇప్పటికీ ఇస్తున్నారు. రాజ్యాంగంలోని అధికరణాలు అన్నింటినీ సమగ్రంగా చర్చించి, ఆమోదించే ముందు రాజ్యాంగ నిర్మాతల మదిలో మెదిలి, చిత్రాలుగా రూపుదిద్దుకున్న భావాల సారాన్ని కూడా ప్రజలు తెలుసుకు తీరాలి.

రాజ్యాంగంలోని తొలి అధికరణమైన పౌరసత్వం గురించిన పేజిలో భారతీయ వైదిక జీవనం గురించిన చిత్రం ఉంది. ఆ తరువాత అతి ముఖ్యమైన ప్రాథమిక హక్కుల పేజిలో రావణ సంహారం గావించి లంక నుండి తిరిగి వస్తున్న లక్ష్మణ సమేత సీతారాముల చిత్రం ఉంది. దేశ ప్రజలకు ఒకే పౌర చట్టాన్ని రూపొందించాలని, గోవధను నిషేధించాలని, పాలకులకు మార్గదర్శనం కావించే ఆదేశిక సూత్రాలున్న పేజిలో అర్జునుడికి కర్తవ్యాన్ని నిర్దేశిస్తూ గీతోపదేశం చేస్తున్న శ్రీకృష్ణుని చిత్రం ఉంది.

భారత రాజ్యాంగంలో అలాంటి చిత్రాలు ఉన్నాయంటే మన లౌకికత మంటగలిసి పోదా అని, నేటి తరానికి అనుమానం రావచ్చు!

అసలు రాజ్యాంగంలో లేని, కొందరి రాజకీయ అవసరాల కోసం కాలాంతరంలో చేర్చిన 'లౌకిక' పదానికి పెడార్థాలు, విపరీతార్థాలు తీయడం వల్లనే ఇలాంటి సందేహాలకు వీలు కలుగుతోంది. ఈ లౌకిక పదాన్ని అర్థం చేసుకోవడంలో, సరిగా అన్వయించుకోవడంలో రాజకీయ పార్టీలు, నాయకులు ఆఖరికి కోర్టులు, న్యాయమూర్తులు సైతం దారితప్పారు అనడానికి ఉదాహరణలు కోకొల్లలు. వాటిలో ముఖ్యంగా పేర్కొనదగినది ట్రిపుల్ తలాక్ వివాదం. దీని మూలాలు ఖురాన్‌లో ఉన్నందున, ఇది మత సంబంధమైనదని, దీనిలో జోక్యం చేసుకోడానికి న్యాయమూర్తులు సందేహించారు. షాబానో కేసులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పిస్తే దాన్ని నిర్వీర్యం చేయడానికి 1986లో చట్టం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

రాముడు అయోధ్యలో జన్మించాడని రామాయణంలో ఉన్నందున అది మత సంబంధమైన విషయం కనుక మేము జోక్యం చేసుకోకూడదు అని కోర్టులు భావించలేదు. ఆ వివాదాన్ని స్వీకరించి తేల్చకుండా ఏళ్ళ తరబడి నానబెట్టాయి. శని సింగనాపూర్ ఆలయంలోకి, శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను వివక్ష, మహిళా హక్కుల అణచివేత అని రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు, కోర్టులు సైతం ప్రకటిస్తాయి.

హాజీ అలీ దర్గాలోకి మహిళలను అనుమతించకపోవడం మత సంబంధమైన వ్యవహారం అంటారు. జల్లికట్టు, ఉట్టి కొట్టడం నిషేధించదగిన హింసాత్మక క్రీడలు, బక్రీద్ రోజు ఒంటె లాంటి పెద్ద జంతువును బలివ్వడం, ఇమామ్ హుస్సేని స్మృతి పేరిట కత్తులతో ఆడుకోడం అనుమతించాల్సిన మతాచారం అంటారు. మతం ప్రాతిపదికన కేరళలో ఏకంగా ఒక జిల్లాను ఏర్పాటు చేయడం లౌకికత పేరిట సాగిన బుజ్జగింపు రాజకీయాలకు పరాకాష్ట.

రాజ్యాంగం పట్ల సరయిన అవగాహన పెంచుకుని రాజ్యాంగ స్ఫూర్తితో పాలించగల వారిని ప్రజలు ఎన్నుకోవాలి. ప్రజాబలంతోనే జాతి నిర్మాతలు ఆశించిన రాజ్యాంగ ధర్మ ప్రతిష్ఠాపన జరగాలి!





# మేడారం జాతరకు బిజెపి ఆహ్వానం

జనవరి 30 నుంచి ఫిబ్రవరి 4 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడారంలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావును, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం ఆహ్వానించింది. తెలంగాణలో ఘనంగా నిర్వహించుకునే మేడారం సమ్మక్క-సారక్క జాతరకు పొరుగు రాష్ట్రాల గవర్నర్‌లు, ముఖ్యమంత్రులను ఆహ్వానించడంలో భాగంగా సీహెచ్.విద్యాసాగర్‌రావు, దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిశారు. ఆదివాసీ కుంభమేళగా ప్రసిద్ధి గాంచిన మేడారం జాతరకు రావాలని కోరారు. లక్ష్మన్ బృందం ఆహ్వానంపై మహారాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. తప్పకుండా మేడారం జాతరకు హాజరవుతామని నేతలకు హామీ ఇచ్చారు. ఈ బృందంలో లక్ష్మన్‌తో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ టి.రాజేశ్వర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చందా లింగయ్య దొర, వన్నాల శ్రీరాములు, ఎస్టీ మోర్చా జాతీయ కార్యదర్శి అమర్‌సింగ్ పవార్ తదితరులు ఉన్నారు.

ఇక జనవరి 6న బిజెపి ప్రతినిధి బృందం





చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్‌ను మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆహ్వానించింది. జాతర విశేషాలను తెలుసుకున్న రమణ్ సింగ్ తప్పకుండా మేడారం వచ్చి అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటానని తెలిపారు. బిజెపి ప్రతినిధి బృందంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, జి.ప్రేమేందర్ రెడ్డి, మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సేవా సమితి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర ఉన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి



జనవరి 6న హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, జాతీయ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రవీందర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వర్తమానం

# సాయిలు కుటుంబానికి న్యాయం చేయాలి!



పిట్లం మండలం కారేగాంలో మృతి చెందిన సాయిలుది ముమ్మాటికి హత్యేనని బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్‌రెడ్డి కుండబద్దలు కొట్టారు. సాయిలు మృతిపై జిల్లా పాలనాధికారి, ఎస్పీ ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపారని ఆరోపించారు. ప్రభుత్వ ఒత్తిడి మేరకే కేసును పక్కదారి పట్టించారని విమర్శించారు. ఇసుక మాఫియా ఆగడాలకు వ్యతిరేకంగా బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి ఆధ్వరంలో జనవరి 17న కామారెడ్డి కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

ధర్నాలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ సాయిలు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండు చేశారు. పిట్లం మండలంలో అక్రమ రవాణా జరుగుతుంటే అడ్డుకున్న వీఆర్‌ఏ సాయిలును ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపారన్నారు. దీనిపై అధికారులు తప్పుడు నివేదిక ఇస్తే పాపం పండుతుందన్నారు. కేసు పునర్విచారణ చేపట్టాలని డిమాండు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని లేవనెత్తుతామని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఇసుక మాఫియా చెలరేగిపోతోందని, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కుమ్మక్కై జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని విమర్శించారు. మంజీర పరివాహక ప్రాంతంలో జోరుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం విశ్వసించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని.. ఉన్నదంతా కేసీఆర్ స్వామ్యమేనని దుయ్యబట్టారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మాఫియాలే పాలన సాగిస్తున్నాయని విరుచుకుపడ్డారు. ఉద్యమ సమయంలో పని చేసిన వ్యక్తులు కేసీఆర్ ప్రభుత్వానికి కనిపించకుండా పోయారని విమర్శించారు. కోదండరాం, మందకృష్ణ మాదిగ, ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు, ఉద్యమకారులు ఎవరినీ కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకించిన ఎంఐఎం నేతల్ని నెత్తిన ఎక్కించుకుంటున్నారన్నారు. ఉద్యమకారులపై దాడులు చేసిన వారికే మంత్రి పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతున్న విద్యార్థులపై, యువకులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు.

నాలుగేళ్లలో గ్రామాలకు నయా పైసా ఇవ్వని కేసీఆర్ ప్రభుత్వం, కేంద్రం ఇచ్చే నిధులతో సోకులు పడుతోందన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకే పంచాయతీరాజ్ చట్టం మార్పు అంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కామ్‌దారులు వంతులవారీగా విధులు నిర్వహిస్తుంటారన్నారు.

బిజెపి చేపట్టిన ఆందోళనలో కిషన్‌రెడ్డి తోపాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,



సాయిలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పాలనాధికారిని కలిసేందుకు కిషన్‌రెడ్డితో పాటు, నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. తోపులాట చోటుచేసుకుంది. దీంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కిషన్‌రెడ్డితో పాటు నేతలు, కార్యకర్త ల్ని అరెస్టు చేసి ఠాణాకు తరలించారు.

ధర్నాలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఉమ్మడి నిజామాబాద్‌జిల్లాలో మంత్రి అండతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతోం దని, విమర్శించారు. బోధన్ ప్రాంతంలో కూడా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తెలంగాణ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మురళీధర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఇటుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతి చెందినట్లు పేర్కొనడం దారుణమన్నారు. జిల్లా అధ్యక్షుడు బాణాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను నిరోధించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ ఎస్.మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు సిద్ధి రాములు, రాంరెడ్డి, బిజెపి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కృష్ణాగౌడ్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సుధాకర్, రైతు విభాగం అధ్యక్షుడు కిషన్‌రావు, నాయకులు, పార్టీ కౌన్సిలర్లు రమేశ్, ప్రభాకర్ యాదవ్, రాజులు, సతీష్, శ్రీనివాస్, రవి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**




వర్తమానం

# జర్నలిస్టులను మోసం చేసిన కేసీఆర్

## టీజేయూ-2018 డైరీ ఆవిష్కరణలో డా॥ లక్ష్మన్

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన జర్నలిస్టులను రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ విస్మరించారని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ విమర్శించారు.

జనవరి 9న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (టీజేయూ)-2018 డైరీని లక్ష్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవటంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. వరంగల్‌లో ప్రెస్ క్లబ్ నిర్మిస్తామని, హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌ను బహుళ అంతస్తుల భవనంలోకి మారుస్తామని చెప్పిన కేసీఆర్.. జర్నలిస్టులను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని.. ఉద్యోగంతో పాటు ఉద్యమంలోనూ క్రియాశీలకంగా వ్యవహరించారని లక్ష్మన్ ప్రశంసించారు. తీవ్ర ఒత్తిడి మధ్య పనిచేస్తున్న జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతున్నా వీరికి సరైన వైద్య సదుపాయాలు కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అన్ని పత్రికలకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ విముక్తి కోసం అహర్నిశలు శ్రమించి అసువులు బాసిన షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో పనిచేస్తున్న టీజేయూను ప్రశంసించారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కూడా కనీస హక్కుల కోసం ప్రజలు పోరాడాల్సిన దుస్థితి తలెత్తిందని మండిపడ్డారు. హక్కుల సాధన కోసం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని ముందుకెళ్తామని లక్ష్మన్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి బిజెపి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమానికి వెన్నుపోటు పొడిచిన వారు లెఫ్ట్-రైట్‌గా ఉన్నారని, తెలంగాణ కోసం పోరాడిన వారు బయట ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణను వ్యతిరేకించిన మజ్లిస్‌తో దోస్తీ కొనసాగడం దౌర్భాగ్యమని డా॥ లక్ష్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి రాష్ట్ర మీడియా కన్వీనర్ సుధాకర్ శర్మ, టీజేయూ అధ్యక్షుడు కప్పర ప్రసాద్, టీజేయూ రాష్ట్ర నాయకులు నీలేశ్, నర్సింహ, హబీబ్ బేగ్, బింగి స్వామి, అరవింద్, బోగి బాబు తదితరులు పాల్గొన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి




జనవరి 5న జరిగిన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, మహిళా మోర్చ జాతీయ అధ్యక్షురాలు విజయ రాహత్కర్, రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, మహిళా మోర్చా నేతలు తదితరులు పాల్గొన్నారు.



నేను, నా దేశం - ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్.అంబేద్కర్




# బీసీల సమస్యలపై బిజెపి గళం

బీసీల పట్ల చిన్నచూపుతో వ్యవహరిస్తే సహించేది లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ హెచ్చరించారు. అన్నిరంగాల్లో బీసీలకు సముచిత స్థానం కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జనవరి 10న జరిగిన బీసీ ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ లక్ష్మన్ మాట్లాడుతూ.. సమాజంలో ఉండే చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రయోజనం చేకూరేలా సామాజిక న్యాయం కోసం పాటు పడుతున్న ఏకైక పార్టీ బిజెపి అని స్పష్టం చేశారు. బీసీలకు బర్లు, గొర్లు వంటి తాయిలాలిచ్చి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.

దళితుడిని, ముస్లింను రాష్ట్రపతిని.. చాయ్ అమ్ముకుని జీవనం కొనసాగించిన ఓ సామాన్య వ్యక్తి బీసీని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదేనని అన్నారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్నారని కొనియాడారు.

ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా వ్యవహరిస్తూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. మోదీ సామాజిక వర్గంపై, వేసుకునే బట్టలపై, తీసుకునే ఆహారంపైనా రాద్ధాంతం చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి దేశాన్ని పూర్తిగా దోచుకుందని, బడుగు, బలహీన వర్గాల గురించి మాట్లాడే హక్కు ఆ పార్టీకి లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏనాడైనా బీసీని ప్రధానిని చేసిందా అని ప్రశ్నించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తుల్ని పూర్తిగా విస్మరించిందని డాక్టర్ లక్ష్మన్ విమర్శించారు. కుల వృత్తులపై ఆధారపడిన వారు కూలీలుగా మారుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో దళితులపై దాడులు, రైతులకు బేడీలే మిగిలాయన్నారు. గత మూడున్నరేళ్లలో బీసీల కోసం కనీసం 4 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని లక్ష్మన్ విమర్శించారు. బీసీల సమస్యలపై చర్చించకుండా ఎందుకు వివక్ష చూపుతున్నారని అసెంబ్లీలో ప్రశ్నించిన తర్వాత సీఎం కేసీఆర్ బీసీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలనే టీఆర్ఎస్ పాలకులు కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ముస్లిం రిజర్వేషన్ల పేరిట బీసీలకు అన్యాయం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీల 34 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు బీసీ-ఈ పేరిట రిజర్వేషన్లను కల్పించడం వల్ల బీసీలు నష్టపోతున్నారన్నారు.

కుల, మతాల పేరిట ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. రాష్ట్రంలో ఈ ప్రభుత్వాన్ని మజ్లిస్ నడిపిస్తుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. ఎప్పటి నుంచో ఉద్యమిస్తున్నా ఇప్పటివరకు బీసీ సబ్‌ప్లాన్ ఊసే లేదని, వచ్చే బడ్జెట్‌లో బీసీలకు సబ్‌ప్లాన్ తీసుకురావాలని లక్ష్మన్ డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల వాటా పొందే వరకు మడమ తిప్పకుండా పోరాటం చేస్తామని లక్ష్మన్ హెచ్చరించారు.

రాబోయే బడ్జెట్ సమావేశాల్లో సబ్‌ప్లాన్ చట్టం తెచ్చి, చట్టరీత్యా విధిగా బడ్జెట్ కేటాయించి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీసీ ఎజెండాతోనే ముందుకు పోతామని తెలిపారు. బీసీల హక్కులను కాలరాస్తున్న ఈ బీసీ వ్యతిరేక ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని డాక్టర్ లక్ష్మన్ హెచ్చరించారు.

బీసీలకు న్యాయం జరిగేలా పల్లెపల్లెలో బీసీ చైతన్య కార్యక్రమాలను చేపడతామని, తెలంగాణలో సామాజిక న్యాయం కోసం బిజెపి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీల ఈ ఆత్మీయ సమ్మేళనం భవిష్యత్ పోరుబాటకు నాంది అని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ చట్టం చేసేంతవరకు, బీసీలకు ఫీజు బకాయిలు చెల్లించేవరకు ఓబీసీ మోర్చా తరఫున బిజెపి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తుందని డాక్టర్ లక్ష్మన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్ రావు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీ నారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, వై.గీత, రాష్ట్ర కార్యదర్శి ప్రేమ్‌రాజ్ యాదవ్, కటకం నర్సింగ్ రావు, అల్జాపూర్ శ్రీనివాస్, అశోక్ కుమార్ యాదవ్, స్వామి గౌడ్, ఆకుల రమేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

అత్మగౌరవాన్ని నష్టపరచుకొని జీవించే జీవితం మృత్యువు కంటే హీనమైనది. - భర్తృహరి

# ప్రపంచ నేతల్లో మోదీ @ 3



భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన నేత అని మరోసారి రుజువైంది. ప్రపంచ ప్రముఖ నేతలపై ఓ అంతర్జాతీయ సర్వే చేపట్టగా అందులో ప్రధాని మోదీ మూడో స్థానంలో నిలిచారు. అమెరికా, చైనా, రష్యా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, జిన్‌పింగ్, పుతిన్ లాంటి అగ్రనేతలను కూడా అధిగమించి మోదీ టాప్ 3లో చోటు దక్కించుకున్నారు.

గాలప్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రపంచ ప్రముఖ నేతలపై గత ఏడాది అక్టోబరు–డిసెంబరు మధ్య ఓ సర్వే చేపట్టింది. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లో ఈ సర్వే నిర్వహించి.. ప్రముఖ నేతలపై ప్రజల నుంచి అనుకూల, ప్రతికూల అభిప్రాయాలను సేకరించింది. వీటి మధ్య భేదం ఆధారంగా ర్యాంకులను కేటాయించింది. ఇందులో జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ మొదటి స్థానంలో నిలవగా.. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయల్ మేక్రాన్ రెండో ర్యాంకులో ఉన్నారు. ఇక 8 పాయింట్ల నెట్ స్కోర్‌తో ప్రధాని మోదీ ఈ జాబితాలో మూడోస్థానంలో నిలిచారు. మోదీ తర్వాత బ్రిటన్ ప్రధాని థెరిసా మే, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ టాప్ టెన్‌లో ఉన్నారు.

# చరిత్ర సృష్టించిన నిర్మలా సీతారామన్



వైమానిక దళ యుద్ధ విమానం సుఖోయ్–30 ఎంకేఐలో ప్రయాణించిన తొలి మహిళా 'రక్షణ శాఖ మంత్రి'గా నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించారు. 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తర్వాత ఈ విమానంలో విహరించిన రెండో మహిళా నాయకురాలూ నిర్మలనే కావడం విశేషం. జీ–సూట్ ధరించి, హెల్మెట్ పెట్టుకొని ఆమె కాక్‌పిట్‌లో పైలట్ వెనుక సీట్లో కూర్చున్నారు. రాజస్థాన్‌లోని పాకిస్థాన్ సరిహద్దులకు సమీపంలో వెస్టర్న్ సెక్టార్ నుంచి జనవరి 17న మధ్యాహ్నం ఒంటి గంటకు ఈ విమానం బయలుదేరింది. జోధ్‌పూర్ మీదుగా 8,000 మీటర్ల ఎత్తుల్లో మెరుపు వేగంతో పైలట్ దీన్ని నడిపారు. 45 నిమిషాల ఈ ప్రయాణం మరచిపోలేని అనుభూతిగా నిర్మల చెప్పారు. 'పైలట్ చాలా నైపుణ్యంతో విమానం నడిపారు. ఎవరెస్టుకు మించిన ఎత్తుల్లోకి మాక్ 1 వేగంతో తీసుకెళ్లారు. అసలు అసౌకర్యమన్న మాటే లేదు'అని ఆమె వ్యాఖ్యానించారు. విమానం దాడిచేసే విధానం, కాక్‌పిట్ గురించి ఆమెకు పైలట్ వివరించారు.



జనవరి 14న హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో జరిగిన పతంగుల పండుగలో కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బద్ధం బాల్ రెడ్డి, వెంకట రెడ్డి తదితరులు

కొత్తగూడెంలోని రామవరం, పంజాబ్‌గడ్డలో 40 ఏళ్లుగా స్థిరనివాసం ఏర్పర్చుకున్న పేదల ఇళ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా రెవెన్యూ అధికారులు కూలగొట్టారు. పేదల ఇళ్ల కూల్చివేతను నిరసిస్తూ కొత్తగూడెం బిజెపి అధ్యక్షుడు యెర్రా కామేశ్ బాధితులను పరామర్శించారు.





మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. – స్వామి వివేకానంద



ముఖచిత్ర కథనం

# లక్ష్మన్ పర్యటనతో వనపర్తి, గద్వాల జిల్లాలో నూతనోత్సాహం

• భువన

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ వనపర్తి, గద్వాల జిల్లాల పర్యటన విజయవంతమైంది. జనవరి 12, 13న రెండు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో లక్ష్మన్‌కు ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు బ్రహ్మరథం పట్టారు. తొలిరోజు స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తకోట, చీమనగట్టులో ఏర్పాటు చేసిన వేరువేరు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చీమనగట్టులో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో వనపర్తిలో ఏర్పాటు చేసిన భారీ నిరుద్యోగ గర్జన సభలో పాల్గొని అధికారిక టీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. అక్కడే 'చేయూత' అనాథ శరణాలయాన్ని సందర్శించి అక్కడున్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. వివేకానంద జయంతి రోజే పుట్టిన చిన్నారులు యజ్ఞశ్రీ, నరేందర్, ఝాన్సీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల ఆదరాభిమానులకు ముగ్ధులైన లక్ష్మన్ వారికి భగవంతుడు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని దీవెనలు



అందించారు. ఎర్రవల్లి చౌరస్తా వద్ద గద్వాల జిల్లా బిజెపి శ్రేణులు లక్ష్మన్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ తీశారు.

రెండో రోజు డా॥ లక్ష్మన్ ఆలంపూర్ జోగులాంబ దేవీని దర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. గద్వాలలో పెద్దసంఖ్యలో యువకులు లక్ష్మన్ సమక్షంలో బిజెపిలో చేరారు. మాలమహానాడు ఉండవెల్లి అధ్యక్షుడు పి.నరసింహుడు, కంచుపాడు మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసులు, టి.వెంకట్రాములుతో పాటు వారి అనుచరులు బిజెపిలో చేరారు. ఆలంపూర్ నియోజకవర్గ శక్తి కేంద్రాల ఇంచార్జీల సమావేశంలో పాల్గొని శ్రేణులకు మార్గదర్శనం చేశారు. అదేరోజు బిజెపి జోగులాంబ గద్వాల జిల్లా పదాధికారులతో భేటీ అయి సమకాలీన రాజకీయాంశాలను చర్చించారు. ఈ పర్యటనలో లక్ష్మన్ ఎక్కడికెల్లినా పార్టీ శ్రేణులు, అభిమానులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన రెండు జిల్లాల్లోని నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ■










# ఉద్యోగాల భర్తీ కోసం పోరాడుతాం!

రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలన్నింటినీ భర్తీ చేసేంతవరకు బిజెపి మడమ తిప్పకుండా పోరాటం చేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ హెచ్చరించారు. ఆందోళనలతో ప్రభుత్వం మెడలు వంచి నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని తేల్చి చెప్పారు. వనపర్తి 'నిరుద్యోగ గర్జన'లో లక్ష్మన్ మాట్లాడుతూ... లక్షల ఉద్యోగాలిస్తామని ఎన్నికల ముందు హామీలిచ్చిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక మాటమార్చి నిరుద్యోగులను వంచిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపిందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న కేసీఆర్ కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రైతు సమన్వయ సమితిల పేరిట టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు మాత్రం రాజకీయ ఉద్యోగాలిస్తూ.. వారి రాజకీయ నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాలు తప్ప.. మరే ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని, ప్రజాసమస్యలపై నిరసనలు, ఆందోళనలు, పోరాటాలు చేస్తున్న వారిని అణచివేయడం కోసం ఆ పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ఈ మూడున్నరేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ కోసం ఆత్మ బలిదానమిచ్చిన విద్యార్థుల ఆశయాలను తుంగలో తొక్కిన ఈ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిజాం చక్కెర కర్మాగారం మూతపడి అనేకమంది కార్మికులు రోడ్డున పడ్డారని, సిర్‌పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లు మూతబడి దాదాపు 10 వేల కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రభుత్వం వారిని ఆదుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూతపడ్డ కర్మాగారాలను తెరిపించకుండా ఈ ప్రభుత్వం కార్మికుల కుటుంబాలను అగమ్యగోచర పరిస్థితుల్లోకి నెట్టిందన్నారు.



రాష్ట్రంలో చాలామంది ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్ లక్ష్మన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క తాగునీరు లేక జనం అల్లాడుతుంటే.. మరోవైపు మద్యం మాత్రం ఏరులై పారుతోందని విమర్శించారు. మద్యం రక్కసి బారినపడి అనేక కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని వాపోయారు.

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మజ్లిస్ ఎజెండాను అమలు చేస్తున్నారని, నిజాంకు వ్యతిరేకంగా అసువులు బాసిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య వంటి అమరుల స్ఫూర్తికి భంగం కలిగేలా ఈ రోజు నిజాంను కీర్తిస్తున్నారని విమర్శించారు. ఇవాళ తెలంగాణ ద్రోహులు మంత్రులు, ఎమ్మెల్యేలు అయ్యారని స్వయంగా టీఆర్ఎస్ నాయకులే ఆవేదన చెందుతున్నారని తెలిపారు. కేసీఆర్ మాటల గారడితో ప్రజలను మభ్య పెడుతున్నారని, మూడున్నరేళ్లయినా ఇంతవరకు ఏ ఒక్క వర్గం సమస్యలు పరిష్కరించలేదని డాక్టర్ లక్ష్మన్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలయ్యాయని దుమ్మెత్తి పోశారు. అవినీతి, ఆరోపణల్లో కూరుకుపోయిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని డాక్టర్ లక్ష్మన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వనపర్తి జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్ రావ్, రజనీ రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి, బి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో యోవమోర్చా కార్యకర్తలు తరలివచ్చారు. ■



భూ ప్రపంచం మన మాతృభూమి – సమస్త మానవాళీ మన జాతి. – శ్రీ వీర సావర్కార్



# గద్వాలపై టీఆర్ఎస్ నిర్లక్ష్యం బాధాకరం

జిల్లా పర్యటనలో భాగంగా జనవరి 13న గద్వాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డా॥ లక్ష్మణ్ మాట్లాడుతూ వెనుకబడ్డ గద్వాల జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకెళ్తామన్నారు. జ్యోతిర్లింగాల్లో ఒక్కటైన జోగులాంబ శక్తిపీఠం ఉన్న ఈ జిల్లా పాలకుల నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరాస్యతలో గద్వాల జిల్లాలోని గట్టు మండలం అథమ స్థాయిలో ఉందని, పాలకులు జిల్లాను పూర్తిగా విస్మరించారని లక్ష్మణ్ విమర్శించారు. గద్వాల ప్రజలు తాగు, సాగు నీరులేక ఎన్నో ఏళ్లుగా అవస్థలు పడుతున్నారని, టీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకు ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేకపోయిందని దుయ్యబట్టారు.

టీఆర్ఎస్ నేతలు ఎన్నికల ముందు గద్వాల జిల్లా అభివృద్ధి కోసం ఎన్నో హామీలిచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటిని విస్మరించారన్నారు. జిల్లా ప్రజలు నీటి చుక్క కోసం అష్టకష్టాలు పడుతున్నారని, ఎటు చూసినా ఎడారిని తలపించేలా భూములన్నాయని జిల్లాలోని ప్రాజెక్టుల నిర్మాణం నిర్లక్ష్యానికి గురయ్యాయని మండిపడ్డారు. కాలడ్డం పెడితే మన ఇళ్లల్లోకి, పొలాల్లోకి నీళ్లు రావాలన్న కేసీఆర్... మూడున్నరేళ్లయినా కనీసం జిల్లాలోని తాగునీటి సమస్యను కూడా పరిష్కరించకపోవడం దారుణమన్నారు. పక్కనే కృష్ణా నది ఉన్నా... పంటలకు మాత్రం సాగునీరు లేక రైతన్నలు అరిగోస పడుతున్నారని వాపోయారు. జూరాల, నెట్టంపాడు, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తికాక నిరుపయోగంగా మారాయన్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కమీషన్ల కక్కుర్తితో ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో వేల కోట్ల వ్యయాన్ని పెంచారని, దీంతో నేతలు, కాంట్రాక్టర్లు లబ్ధి పొందుతున్నారు తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతున్నా జిల్లా ప్రజలెప్పుడూ అంధకారంలోనే మగ్గుతున్నారని, ప్రజలకు నిరంతరం విద్యుత్ కోతలే మిగిలాయన్నారు. సీడ్ కాటన్‌కు పేరున్న గద్వాల జిల్లాలో.. ఎంతో కష్టపడి పండించిన పత్తిరైతులు దళారుల బారిన పడి మోసపోతున్నారని, నకిలీ విత్తనాల బెడదతో పంట నష్టం వాటిల్లి అనేక మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆయన విమర్శించారు.



గద్వాల జిల్లాలో కరవు, కాటకాలు పరిపాటిగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ జిల్లాలో ప్రజలు వలసబాట పడుతున్నారన్నారు. గద్వాలలో హ్యాండ్లూమ్ ప్రాజెక్టు ఏర్పాటుకు శంకుస్థాపన చేసినా.. ఇప్పటికీ అది అతీగతీ లేదని డాక్టర్ లక్ష్మణ్ దుయ్యబట్టారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పనులు నత్తనడకనే సాగుతున్నాయన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పేరిట చీరలు పంపిణీ చేస్తే.. అందులోనూ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఎక్కడో గుజరాత్ నుంచి నాసిరకం చీరలు తీసుకొచ్చి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్నారు.

సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ నినాదంతో ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధికి పెద్దపీట వేస్తే, తెలంగాణలో మాత్రం దానికి విరుద్ధంగా కుటుంబ పాలన సాగుతోందని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ నిర్లక్ష్యం కారణంగా గద్వాల జిల్లా పూర్తిగా వెనకబడిపోయిందన్నారు. కార్మికులు, కర్షకులు, అన్ని కుల వృత్తులవారు అన్యాయానికి గురయ్యారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో ప్రజలు బిజెపిని ఆదరిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.■

# స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని..



హైదరాబాద్ పద్మారావునగర్‌లో బీజేవైఎం నివాళులు



మహబూబ్‌నగర్ ఎల్లమ్మగుడిలో బిజెపి నివాళులు



స్వామి దయానంద గ్రూప్ ఇన్‌స్టిట్యూషన్స్ వేడుకల్లో జి.కిషన్ రెడ్డి



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో బిజెపి వేడుకలు



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌లో వేడుకలు



దేవరకొండలో బిజెపి వేడుకలు




ఖమ్మం అనాథ ఆశ్రమంలో చిన్నారులకు పండ్లు పంచిన బిజెపి నేతలు



కామారెడ్డి జిల్లా బాన్స్‌వాడలో బిజెపి వేడుకలు




హైదరాబాద్ మైలార్‌దేవ్‌పల్లిలో బీజేవైఎం వేడుకలు



వికారాబాద్ జిల్లా తాండూరులో బిజెపి వేడుకలు



సాధారణంగా విజ్ఞులు వింటారు, మేధావులు మాట్లాడుతారు, మూర్ఖులు వాదిస్తారు.




## హజ్ సబ్సిడీ తొలగింపు:
# ముస్లిం సంక్షేమం దిశగా బలమైన అడుగు

• కర్రావు

బిజెపి ప్రభుత్వం హజ్ యాత్రకు ఇచ్చే సబ్సిడీని రద్దు చేయడం ఒక విప్లవాత్మకమైన చర్య. నిజానికి హజ్ యాత్రకు, సబ్సిడీకి ఎలాంటి సంబంధమూ లేదు. హజ్ వెళ్లడం ముస్లింల పవిత్ర కర్తవ్యం. సొంత ధనంతోనే హజ్ యాత్ర చేయాలని వారి పవిత్ర గ్రంథం చాలా స్పష్టంగా చెప్పింది. కానీ హజ్ యాత్రకు సబ్సిడీ కేవలం రాజకీయ కారణాలతో, ఓటుబ్యాంకు లెక్కల కోసం రాజకీయ పార్టీలు కొనసాగిస్తూ వచ్చాయి. దానిని రద్దు చేయడం ద్వారా భారత ప్రభుత్వం వాస్తవ సెక్యులరిజాన్ని అనుసరించింది.

హజ్ సబ్సిడీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్ర మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నక్వీ సబ్సిడీ లేకున్నా ఈ సారి అత్యధిక సంఖ్యలో శ్రద్ధాళువులు హజ చేస్తున్నారని చెప్పారు. ఈ సంవత్సరం 1.75 లక్షల మంది హజ్ యాత్ర చేస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు వెళ్లడం ఇదే ప్రథమం. కాబట్టి హజ్‌కి, సబ్సిడీకి సంబంధం లేదు. ఈ సబ్సిడీకి వెచ్చించే డబ్బును ముస్లిం బాలికల చదువు కోసం వినియోగిస్తామని నక్వీ ప్రకటించడం కూడా హర్షణీయం.

నిజానికి హజ్ సబ్సిడీకి, ముస్లింల అభ్యున్నతికి ఎలాంటి సంబంధమూ లేదు. ముస్లింల అభ్యున్నతికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంది. దానికి పెట్టాల్సిన నిధులను సబ్సిడీకి కేటాయించడం కేవలం రాజకీయం తప్ప మరేమీ కాదు. న్యాయమూర్తులు అల్తమస్ కబీర్, రంజనా దేశాయిలతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం 2012లోనే హజ్ సబ్సిడీని దశలవారీగా తొలగించాలని, 2022 నాటికి పూర్తిగా రద్దు చేయాలని ఆదేశించింది. కాబట్టి బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలనే పాటిస్తోంది. అంతే కాదు, అసదుద్దీన్ ఒవైసీ నుంచి కమాల్ ఫారూఖీ దాకా ముస్లిం నేతలందరూ సబ్సిడీని తొలగించడం మంచిదేనని అన్నారు. అలాంటప్పుడు పిల్లి మెడలో గంట కట్టడానికి ఆలస్యమెందుకు? గతేడాది మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ హజ్ విధానంపై సమీక్ష చేసేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

మరో విషయం ఏమిటంటే హజ్ సబ్సిడీ ముస్లింలకు చేరదు. ఇది కేంద్ర ప్రభుత్వం నుంచి ఎయిర్ ఇండియాకి చేరుతుంది. కేవలం ఒక విమాన సంస్థకు ఆర్థిక సాయం చేయడమే దీని లక్ష్యం. ఆ సంస్థలో పోటీతత్వాన్ని పెంచి, దాని సేవలను సమర్థవంతంగా చేసేలా చేయడానికి బదులు కేంద్రం ఇన్నాళ్లూ బొక్కసంలోని డబ్బును దానికి ధారదత్తం చేస్తూ వచ్చింది. ఆ విధానం తొలగడమే నేటి పోటీ వాతావరణంలో మంచిదన్నది చాలా మంది నిపుణుల అభిప్రాయం. సబ్సిడీ పొందే హజ్ యాత్రికులు ఎయిర్ ఇండియా తప్ప మరొక విమానం ఎక్కడానికి వీలుండదు. 2013లో రూ.577 కోట్లు, 2015లో రూ.529.51 కోట్లు, 2016లో రూ.405 కోట్లు హజ్ సబ్సిడీ రూపంలో ఇవ్వడం జరిగింది. ఒక హజ్ యాత్రికుడి పేరిట 73,526 రూపాయలను విమాన ప్రయాణం కోసం భారత ప్రభుత్వం ఎయిర్ ఇండియాకు చెల్లిస్తుంది. యాత్రికుడికి వాస్తవంగా చేరే ఆర్థిక సాయం కేవలం రూ.2697 మాత్రమే. ఈ విషయం చాలా మందికి తెలియదు.

**హజ్ యాత్రకు సబ్సిడీ విధానం బ్రిటిషర్ల విభజించి, పాలించు విధానం నుంచి ఉద్భవించింది. హజ్ యాత్రికులు బ్రిటిషర్ల పడవలు ఎక్కేవారికి మాత్రమే ఈ సబ్సిడీని ఇచ్చాయి. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అప్పటి ప్రభుత్వం 1959లో హజ్ చట్టాన్ని తీసుకువచ్చింది. 1973 వరకూ పడవలపై ప్రయాణించడం కోసమే సబ్సిడీ ఇచ్చేవారు. ఆ తరువాతే విమాన ప్రయాణానికి సబ్సిడీ ఇవ్వడం మొదలైంది.**

నిజానికి హజ్ యాత్రకు సబ్సిడీ విధానం బ్రిటిషర్ల విభజించి, పాలించు విధానం నుంచి ఉద్భవించింది. 1932లో ది పోర్ట్ హజ్ కమిటీస్ యాక్ట్ పేరిట బ్రిటిష్ ప్రభుత్వం చట్టం చేసింది. అయిదేళ్ల తరువాత షరియత్ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. హజ్ యాత్రికులు బ్రిటిషర్ల పడవలు ఎక్కేవారికి మాత్రమే ఈ సబ్సిడీని ఇచ్చాయి. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అప్పటి ప్రభుత్వం 1959లో హజ్ చట్టాన్ని తీసుకువచ్చింది. 1973 వరకూ పడవలపై ప్రయాణించడం కోసమే సబ్సిడీ ఇచ్చేవారు. ఆ తరువాతే విమాన ప్రయాణానికి సబ్సిడీ ఇవ్వడం మొదలైంది. చాలామంది ముస్లిం నేతలు, మత పెద్దలు సబ్సిడీ విధానాన్ని తొలి నుంచీ వ్యతిరేకిస్తూ వచ్చారు. ముస్లిం సొంత శక్తితో సంపాదించుకున్న ధనంతోనే యాత్ర చేయాలని ఖురాన్ చెబుతోందని వారు పలు మార్లు ప్రకటించారు.

అయితే అదే ముస్లిం నేతలు ఇప్పుడు సబ్సిడీ తొలగింపుపై విమర్శలు గుప్పిస్తున్నారు. వారు కుంభమేళాకు ప్రభుత్వం చేసే ఖర్చును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నిజానికి ఇది హాస్యాస్పదమే కాదు, బట్టతలకు, మోకాలికి ముడిపెట్టడం లాంటిది. ఎందుకంటే కుంభ మేళాకు చేసే ఖర్చు పెద్ద ఎత్తున ప్రజలు జమకూడితే వారికి సదుపాయాలు కల్పించడం కోసం మాత్రమే. ఇవి మౌలిక వసతులను కల్పించడం, క్రమబద్ధంగా స్నానాధికాలు నిర్వహించడం కోసం చేపట్టినవే తప్ప ప్రయాణికుడి వ్యక్తిగత మతపరమైన కర్తవ్యాల పాలన కోసం ఇస్తున్న నిధులు కావు. ఈ తేడాను గమనించాలి. కాబట్టి హజ్ సబ్సిడీ సెక్యులర్ భావనకు వ్యతిరేకమే కాదు, ముస్లింల ప్రయోజనాలకూ మేలు చేసేది కాదు. దృఢమైన నిర్ణయాన్ని తీసుకున్న నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. అంతేకాదు, నలభై అయిదేళ్ల వయసు దాటిన ముస్లిం మహిళలకు మగవారు తోడు లేకుండానే హజ్ యాత్రకు అనుమతినివ్వడం కూడా ప్రశంసనీయం. నలుగురు మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడితే వారికి హజ్ వెళ్లేందుకు అనుమతిని ఇవ్వడం జరుగుతోంది. సౌదీ అరేబియా ఈ మేరకు నిబంధనలను సవరించడం వల్ల ఇది సాధ్యమైంది. ■

ముఖాముఖి

# తలాక్‌పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి



మూడు సార్లు తలాక్ అని విడాకులు పొందడానికి వ్యతిరేకంగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆమోదింపచేసుకునేందుకు మోదీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి **ముఖ్తార్ అబ్బాస్ నక్వీ** స్పష్టం చేశారు. ఈ బిట్లు ఆమోదం పొందడంలో జాప్యం జరగొచ్చు కాని అన్యాయం జరగదని ముస్లిం మహిళలకు ఆయన హామీ ఇచ్చారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిన నక్వీ తలాక్‌ను నిషేధిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుపై కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాల వైఖరిని తప్పుబట్టారు.

**ప్ర.ముమ్మారు తలాక్ బిల్లు పార్లమెంటులో ఆగిపోయింది. మీ కామెంట్?**

**జ.**సంస్కరణ కోసం ఉద్దేశించిన ఈ బిల్లును ఆమోదించడానికి బదులు సెలెక్ట్ కమిటీకి పంపించాలని కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్షం భావించడం దురదృష్టకరం. షా బానో కేసులో జరిగిన చారిత్రక తప్పిదానికి ఈ బిల్లును ఆమోదించి కాంగ్రెస్ తప్పు సరిదిద్దుకుంటుందని అనుకున్నాం. గతంలో చేసిన పాపాన్ని కడిగేసుకుంటుందని భావించాం. కాని కాంగ్రెస్ తన పొరపాటును పునరావృతం చేసింది.

ముమ్మారు తలాక్ బిల్లు మతానికి, ప్రతిష్టకు సంబంధించింది కాదు. ఇది మహిళలకు న్యాయం చేయడానికి ఉద్దేశించింది. భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వం కల్పిస్తోంది. కాని ప్రతిపక్షాలు మహిళల హక్కులకు విరుద్ధంగా వ్యవహరించాయి. తద్వారా మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హామీలకు వ్యతిరేకంగా ప్రవర్తించాయి. ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడి సంస్కరణలను అడ్డుకున్నందుకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

**ప్ర.కాని ఈ బిల్లులో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కోరిన మార్పుల విషయం ఏమిటి? ఈ బిల్లును నిలువరించడంలో కాంగ్రెస్ "ద్వంద్వ ప్రమాణాలు" అనుసరిస్తోందని ప్రభుత్వం ఆరోపించింది కదా?**

**జ.**చర్చలకు, సంప్రదింపులకు, సూచనలకు మేం సిద్ధంగా ఉన్నామని చెప్పాం. బిల్లులో ఏ సవరణ విషయంలోనైనా చర్చించడానికి సిద్ధం అని తెలియజేశాం. కాని ప్రతిపక్షాలు కోరిన సవరణలు ఏమిటి? శిక్షకు సంబంధించిన అంశాలను తొలగించాలని కాంగ్రెస్ వాదిస్తోంది. ముమ్మారు తలాక్ అని చెప్పిన భర్త జైలుకువెళ్తే ఆ మహిళకు భరణం ఎవరు చెల్లిస్తారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. కాని భర్త చట్ట విరుద్ధమైన, రాజ్యాంగ వ్యతిరేకమైన పని ఎందుకు చేయాలని అడుగుతున్నాం. చట్ట విరుద్ధంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరించిన వారు జైలుకెళ్లాల్సిందే. ముమ్మారు తలాక్ అని విడాకులివ్వడం చట్ట విరుద్ధమైనప్పుడు మళ్లీ చట్టం ఎందుకు అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. హత్య, దోపిడీ, నక్సలిజం చట్ట విరుద్ధం, రాజ్యాంగానికి వ్యతిరేకం కాదా? వీటికి వ్యతిరేకంగా చట్టాలు లేవా? ప్రతిపక్షాల తర్కం వారి వాదనకే విరుద్ధమైంది. లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగినప్పుడు కాంగ్రెస్‌కు అభ్యంతరం లేదు. కాని రాజ్యసభలో చర్చకు వచ్చినప్పుడు మాత్రం బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని పట్టుబట్టింది. దీన్నే ద్వంద్వ ప్రమాణాలు అంటారు. విధి లేక కాంగ్రెస్ లోక్‌సభలో బిల్లును సమర్థించక తప్పలేదు.

**ప్ర.కాంగ్రెస్ నిస్సహాయంగా ఉందని మీరు ఎందుకు అనుకుంటున్నారు?**

**జ.**ఎందుకంటే కొన్ని మతతత్వ వర్గాలు ఒత్తిడి చేశాయి. ఆ వర్గాలు అన్ని విషయాల్లో మతం ప్రస్తావన తెస్తాయి. సతీ సహగమనాన్ని నిషేధించాలనుకున్నప్పుడు ఇలాగే మతం ప్రస్తావన తీసుకొచ్చారు. సతీ సహగమనాన్ని నిషేధించకూడదని కొంత మంది బ్రిటిష్ పార్లమెంటుకు లేఖ కూడా రాశారు. బాల్య వివాహాలను రద్దు చేసినప్పుడు ఇలాంటి వాదనలే చేశారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు ముస్లిం మహిళలకు దక్కాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నప్పుడూ ఇవే వాదనలు వినిస్తున్నారు. కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయాలు అనుసరించి ముస్లిం వర్గ మనోభావాలను దెబ్బ తీసింది.

**ప్ర.కాంగ్రెస్ ఓటుబ్యాంకు రాజకీయాలు అనుసరించి ముస్లిం వర్గ మనోభావాలను దెబ్బ తీసిందంటున్నారు. ఎలా?**

**జ.**ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి ప్రయోజనం కలుగుతుందని కొందరు మతతత్వవాదులు, కాంగ్రెస్, కొన్ని ప్రతిపక్షాలు భావించాయి. షా బానో కేసు విషయంలో కొన్ని ముస్లిం సంస్థలు తీవ్ర నిరసనలకు, ఆందోళనలకు పాల్పడడం మీకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు ముస్లిం మహిళలకు భరణం ఇవ్వాలని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

తిరగతోడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. సుప్రీం తీర్పు విడాకులు పొందిన మహిళలకు అనుకూలంగా ఉండేది. అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల దృష్టితోనే ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. కాని ముమ్మారు తలాక్ బిల్లు విషయంలో అప్పటి నిరసనల్లాంటివి ఉన్నాయా? లేవు. కేవలం కొన్ని మతతత్వ శక్తులు మాత్రమే మత వ్యవహారాన్ని లేవనెత్తుతున్నాయి. ముస్లింలకు సంబంధించిన వ్యవహారాల్లో తమకే ఆధిపత్యం ఉండాలని ఈ వర్గాలు భావిస్తున్నాయి. ముస్లింలలో ఎక్కువ మంది తలాక్ బిల్లుకు అనుకూలంగానే ఉన్నారు. వారు బిల్లును సమర్థిస్తున్నారు. ముస్లింల ఆలోచనా ధోరణి మారింది. కొన్ని రాజకీయ పార్టీలు కేవలం రాజకీయాలే చేస్తాయని గ్రహించారు. నష్టపోయేది మాత్రం తామేనని తెలుసుకున్నారు.

**ప్ర.అంటే ముస్లిం సమాజం ఈ బిల్లుకు అనుకూలంగా ఉందని మీరు భావిస్తున్నారా?**

**జ.**ఈ బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తే కాంగ్రెస్ వైఖరి తప్పని రుజువవుతుంది. అనేక ఇస్లామిక్ దేశాలు ముమ్మార్లు తలాక్ అని విడాకులివ్వడాన్ని నిషేధించాయి. ఈ పని చేసిన వ్యక్తిని కొరడాలతో కొట్టాలని ఇస్లాం చెప్తోంది. ఇది అన్నింటి కన్నా పెద్ద శిక్ష. ప్రతిపక్షాలు మాత్రం ఈ అక్రమానికి పాల్పడ్డ భర్తను శిక్షించకూడదని అంటున్నాయి. మన దేశం రాజ్యాంగం మీద ఆధారపడి నడుస్తుంది కాని ఏ మతం మీదా ఆధారపడి పని చేయదు. రాజ్యాంగమే మన పవిత్ర గ్రంథం. మన పవిత్ర గ్రంథం మహిళలకు సమాన హక్కులు ప్రసాదించింది.

**ప్ర.కాని ముస్లింలను సంప్రదించకుండానే ఈ బిల్లు రూపొందించారని ప్రతిపక్షాలు అంటున్నాయి కదా?**

**జ.**ఈ అంశం అనేక సంవత్సరాలుగా కోర్టు పరిశీలనలో ఉంది. దీనితో సంబంధం ఉన్న వారు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కేసులో సీనియర్ న్యాయవాదైన కాంగ్రెస్ నాయకుడూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అన్ని అంశాలను చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం చెప్తూనే ఉంది. కాంగ్రెస్‌కు, ప్రతిపక్షాలకు, తమను సంప్రదించలేదని భావించే వారికి తమ అభిప్రాయాలు తీసుకోలేదని వాదించే వారికి తమ వైఖరి వెల్లడించడానికి అవకాశం ఉండేది. కాని కాంగ్రెస్ ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించి నాలుగు గోడల మధ్య చర్చించాలని భావిస్తోంది. అందరూ చర్చించడానికి అవకాశం ఉన్న పార్లమెంటు వేదిక మీద చర్చించడం కాంగ్రెస్‌కి ఇష్టం లేదు.

**ప్ర.వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును ఆమోదింప చేసుకోగలమన్న నమ్మకం ప్రభుత్వానికి ఉందా?**

**జ.**భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తోంది. ఈ బిల్లును ఆమోదింపచేయడానికి మోదీ ప్రభుత్వం నిబద్ధమై ఉంది. ఈ దురాచారం నుంచి ముస్లిం సోదరీమణులను కాపాడాలని భావిస్తోంది. ఈ సారి కాంగ్రెస్ ఈ బిల్లును నిలువరించగలిగి ఉండొచ్చు. కాని వచ్చే సమావేశాల్లో బిల్లును ఆమోదింపచేయగలమన్న నమ్మకం మాకు ఉంది. సామాజిక అంశంపై రాజకీయాలకు పాల్పడి ముస్లింలకు ఆగ్రహం కలిగించామన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలి.

**– జనసందేశ్ ప్రతినిధి**



రాజ్యసభలో ముమ్మారు తలాక్ బిల్లును అడ్డుకున్నందుకు నిరసనగా హైదరాబాద్‌లోని అంబర్‌పేట, జూబ్లీహిల్స్, రాణిగంజ్, మహబూబ్‌నగర్‌లో తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనీఫ్ అలీ, పద్మజా రెడ్డి, రామకృష్ణ, దియానాత్ అలీఖాన్ తదితరులు.

వర్తమానం

# యువత ఉద్యోగాల సృష్టికర్తలవ్వాలి!

> “భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో ఉన్నవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించగలరు.”


ఉద్యోగాల సృష్టికర్తలుగా మన దేశ యువత తయారు కావాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభిలషించారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ యువత నూతన ఆవిష్కరణలను అందించాలని కోరారు. నేటి యువతలో ధైర్యం, సహనం లేవని కొంత మంది అంటున్నారని, అయితే ఒక రకంగా ఇది మన యువతలో సరికొత్త అభినివేశాన్ని రగిలిస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ భావన మన యువజనులు విభిన్నంగా ఆలోచించేలా, కొత్త కొత్త విషయాలను ఆవిష్కరించేలా చేయగలదని



స్పష్టం చేశారు.

గ్రేటర్ నోయిడాలోని గౌతమ్ బుద్ధ విశ్వవిద్యాలయంలో ఏర్పాటైన జాతీయ యువజనోత్సవం-2018 ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ.. పీఎస్ఎల్వీ-సి40ని విజయ వంతంగా ప్రయోగించినందుకు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. అంతరిక్షంలో మనం వేస్తున్న అడుగులు పౌరులకు సహాయకారిగా ఉంటాయని, అలాగే మన అభివృద్ధి ప్రస్థానాన్ని వేగవంతం చేస్తాయని అన్నారు. జిల్లాలలో మాక్ (నమూనా) పార్లమెంట్‌లను నిర్వహించాలంటూ 2017 డిసెంబర్ ‘మన్ కీ బాత్’లో తాను పిలుపునిచ్చిన సంగతి గుర్తు చేశారు. ఆ తరహా మాక్ పార్లమెంట్‌లు మన యువతీ యువకులలో చర్చా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని ప్రధాన మంత్రి వారికి విజ్ఞప్తి చేశారు.

1947 తరువాత జన్మించిన మనకు



> “ఆత్మన్యూనత పెద్ద బలహీనత. తనను తాను ద్వేషించుకునే వారికి పతనం తప్పదు.”

స్వాతంత్ర్య సమరంలో పాలు పంచుకొనే అవకాశం లభించ లేదని, కానీ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యజిం చిన చేసిన త్యాగధనుల కలలు సాకారం చేసే అవకాశం మనకుందని చెప్పారు. మన స్వాతంత్ర్య సమర యోధులు కలలు గన్న భారతదేశాన్ని మనం నిర్మించాల్సి ఉందని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

జాతీయ యువజన దినం, సర్వ ధర్మ సభల సూచకంగా కర్ణాటకలోని బెళగావిలో ఏర్పాటైన ఒక కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగి స్తూ.. స్వామి వివేకానంద సోదరత్వాన్ని నొక్కి చెప్పారని తెలిపారు. భారతదేశం అభివృద్ధిలోనే మన శ్రేయస్సు ఇమిడి ఉందని ఆయన నమ్మారని ప్రధాన మంత్రి వివరించారు. భారతదేశానికి వ్యతిరేకంగా పశ్చిమ దేశాల్లో విస్తృత ప్రచారం జరిగిందని, అది అనుచితమని స్వామి వివేకానంద నిరూపించారని పేర్కొన్నారు. సామాజిక దురాచారాలను వ్యతిరేకిస్తూ స్వామి వివేకానంద గళమెత్తారని మోదీ అన్నారు.

దేశాన్ని విభజించడానికి కొంత మంది ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తులకు ఈ దేశ యువతరం సరైన సమాధానం చెబుతోందని ప్రధాన మంత్రి అన్నారు. మన యువత ఎన్నటికీ పెడదోవ పట్టదని ప్రధాన మంత్రి విశ్వాసం వ్యక్తం



చేశారు. భారతదేశ యువతరమే స్వచ్ఛ భారత్ అభియాన్‌ను నూతన శిఖరాలకు తీసుకుపోతోందని ప్రధాన మంత్రి కొనియాడారు. సమాజానికి సేవ చేసి, సంస్కరించిన ఎంతో మంది సాధువులకు, జ్ఞానులకు భారతదేశం నిలయమని ఆయన తెలిపారు.

సేవాభావం మన సంస్కృతిలో ఒక భాగమని, సమాజానికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలు భారతదేశం అంతటా ఉన్నాయని ఆయన తెలిపారు. మన దేశాన్ని బహిరంగ మల విసర్జన రహితంగా (ఓడీఎఫ్) తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధాన మంత్రి ఉద్బోధించారు.

**-జనసందేశ్ ప్రతినిధి**

## స్వామి వివేకానందుడికి నివాళి



నిత్య నూతన స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద... అందరికీ ఆదర్శనీయుడని, ఆయన చూపిన బాటలో నడిచి నవ భారత నిర్మాణంలో పాలుపంచుకోవాలని యువతకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మన్ పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జనవరి 12న ఆ మహనీయుడికి బిజెపి తెలంగాణ నేతలు ఘన నివాళులు అర్పించారు.

భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాపింప చేసిన వివేకానందుడు యువతకు స్ఫూర్తి దాయకమని అన్నారు. వివేకానందుడి బాటలో నడుస్తున్న ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నవభారత నిర్మాణంలో పాల్గొనాలని లక్ష్మన్ కోరారు. యువతలో ఆదర్శవంతమైన ఆలోచనలు రగిలించేందుకు బీజేవైఎం ఆధ్వర్యంలో “స్వామి వివేకానంద ఆదర్శాలకై నడక” కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్యాంక్‌బండ్ వద్దనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి స్వామి వివేకానంద విగ్రహం వరకు నడిచారు.

ఈ నడకలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్‌తో పాటు శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, యువమోర్చా నగర అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి జాతీయ నాయకుడు నల్లు ఇంద్రసేనా రెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి పాపారావు, అమర్‌నాథ్, సుధాకర్ శర్మ, దాసరి మల్లేశం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. - మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. - శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

స్ఫూర్తి

# స్వామి వివేకానంద: నిత్యచైతన్య దీప్తి

జనవరి 12న స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని..



**భారత్ ఔన్నత్యాన్ని ప్రపంచం నలుమూలలా చాటుతూ.. అది తన ప్రాచీన గౌరవాన్ని తిరిగి పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు నినాదంతో జాతిని జాగృతం చేసిన నిత్యచైతన్య దీప్తి ఆయన.**

వివేకానందుడి పేరు వినగానే ముందుగా జ్ఞాపకం వచ్చే వాక్యాలు.. "ఇనుప కండలు, ఉక్కు నరాలు, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం". కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ... ఇంకో క్షణంలో ప్రాణాలు పోతాయన్న వ్యక్తి సైతం ఈ మాటలతో మళ్లీ జీవం పోసుకుంటాడు. యావత్ యువతను నిత్యచైతన్య దీప్తులను చేసేందుకు వివేకానందుడు పలికిన ఈ స్ఫూర్తి వాక్యాల్లో కొండంత బలం ఉంది... ఎంతో ఆకర్షణ శక్తి ఉంది. యువతకు ఆయన ఇచ్చిన సందేశం దిశదశతో కూడిన మార్గ దర్శిగా పనిచేస్తూనే ఉంది. ఎప్పటికీ అది పనిచేస్తూనే ఉంటుంది.

1863 జనవరి 12న జన్మించిన వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా. బెంగాల్ ప్రెసిడెన్సీలోని కలకత్తాలో జన్మించిన నరేంద్రనాథ్ దత్తా చిన్నప్పటి నుంచే ఎంతో చురుకైన, తెలివైనవాడు. నిత్య నూతన చైతన్య ఝురితో.. తన చుట్టూ ఉండే ఎంతో మందికి ప్రతిక్షణం జ్ఞాన సందేశాలు ఇస్తూనే.. అందరికీ ఆదర్శమూర్తిగా వెలుగొందారు. "లెండి.. మేల్కొండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి" అంటూ తాను యువతకు ఇచ్చిన సందేశం ఒక బలమైన టానిక్ అనే చెప్పాలి. హిందూ యోగిగా వివేకానందుడు అనేక ప్రదేశాలను చుట్టివచ్చారు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా వేదాంత, యోగతత్వ పారాయణంలో వివేకానందుడి ముద్ర అత్యంత క్రియాశీలం.

గురువు రామకృష్ణ పరమహంస కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని, భారత గడ్డ పవిత్రతను నలుమూలలా చాటుతూ.. మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని తిరిగి పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని ఉపన్యాసాలకు, సందేశాలకు అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టి అనేక మంది అతనికి శిష్యులుగా మారారు. పాశ్చాత్య దేశాల్లోకి అడుగు పెట్టిన మొదటి హిందూ అధ్యాత్మికవేత్త కూడా స్వామి వివేకానంద కావడం విశేషం. 1893లో తూర్పు దేశాల తత్వాన్ని చికాగోలో జరిగిన ప్రపంచ మత సదస్సులో ప్రవేశపెట్టడమే కాక, అనేకమంది అమెరికా వాసుల్ని తన మంత్రముగ్ధ వాక్పటిమతో ఆకర్షించి వారి అభిమానాన్ని చూరగొన్నారు. హిందూమతం ప్రాశస్త్యాన్ని, భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన స్వామి వివేకానంద సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని 1985 నుంచి జాతీయ యువజన దినోత్సవంగా జరుపుతూ వస్తోంది.

చికాగోలోని సర్వమత సమ్మేళనం గురించి ముఖ్య విషయం చెప్పుకోవాలి. చికాగోలో స్వామి వివేకానంద బోస్టన్ నగరానికి వెళ్లే మార్గమధ్యంలో ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. ఆయనతో కొద్ది సేపు మాట్లాడిన ఆమె అతని గొప్పదనం ఏంటో అర్థం చేసుకుంది. అతను ఎంతో గొప్ప వ్యక్తి అని గ్రహించి అయన్ను తన ఇంట్లో బస చేయమని కోరింది. ఈ క్రమంలో ఎక్కడ అవకాశం వచ్చినా భారతదేశ సంస్కృతి, హిందూ ధర్మం ప్రాముఖ్యత గురించి వివరించేవారు. స్వామి వివేకానందుడు ప్రపంచ ప్రజలందరినీ సోదర భావంతో చూసేవారు. అందుకు ఉదాహరణే చికాగో సభలో ఆయన మాట్లాడిన మాటలు. అమెరికా దేశపు సోదర సోదరీమణులారా అంటూ ఆయన మాట్లాడటం మొదలు పెట్టగానే సభలో కరతాళ ధ్వనుల మోత మోగడంతో పాటు అప్పటి నుంచి వివేకానంద చాలామందికి ఆరాధ్యులయ్యారు. ఎక్కడికి వెళ్లినా వివేకానందుడు తన ప్రసంగంలో భారతదేశ విలువలను ప్రచారం చేసేవారు. చరిత్ర, సామాజిక శాస్త్రం, తత్వశాస్త్రం, సాహిత్యం ఇలా అన్ని అంశాలపై పట్టు సాధించి.. ప్రతి అంశంపై ధారాళమైన ఉపన్యాసం ఇచ్చేవారు.



డా॥ కె.లక్ష్మణ్
బిజెపి తెలంగాణ అధ్యక్షుడు

స్వామి వివేకానందుడు అప్పటికీ.. ఇప్పటికీ.. ఎప్పటికీ యువతకు ఆదర్శనీయుడే. ఆయన చూపిన మార్గం ఎందరికో స్ఫూర్తిదాయకం. యువతలో గూడు కట్టుకుని పోయిన సోమరితనం, అలసత్వం, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వంటి దుర్గుణాల ను తక్షణమే త్యజించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. వివేకానందుడు ఏనాడో చెప్పిన "లేవండి, మేల్కొండి, లక్ష్యాన్ని చేరేవరకూ విశ్రమించకండి" అన్న మంచిమాటల్ని స్ఫూర్తిగా తీసుకుని ఇప్పటి యువతరం లక్ష్యసాధనలో ముందడుగు వేయాల్సిన అవసరం ఉంది. ఈనాటి యువతలో గూడుకట్టుకుని పోయిన నిరాశ, నిస్పృహలకు స్వామి వివేకానందుడి స్ఫూర్తిదాయక వాక్కులే దివ్యౌషధం కావాలి. నిరంతరం జ్వలించే నిప్పు కణంలా యువత సమస్యలపై సమరశంఖం పూరించి.. ఈ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన తరుణం ఆసన్నమైంది. ఎక్కడ సమస్య ఉంటుందో అక్కడ యువత ఆలోచన ఉండాలి. ఎక్కడ నిర్లక్ష్యం ఉంటుందో అక్కడ యువత చైతన్యం ఉండాలి. ఎవరూ బాధితులు గా మారకుండా.. యువత బాసటగా నిలవాలి.


యువతకు స్ఫూర్తి ప్రదాత, నిరంతర చైతన్యశీలి స్వామి వివేకానందుడి సుగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకుని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ.. భవిష్యత్ భారతావని మేలి రత్నాలుగా ఎవరికి వారు తమను తాము తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. వివేకానందుడి బాటలో పయనించేందుకు ఈ క్షణాలే శుభతరుణంలా భావించి, నవభారత నిర్మాణానికి భావి భారత ముద్దుబిడ్డలందరూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఇదే స్వామి వివేకానందుడికి మనం ఇచ్చే సగౌరవం.■



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద

# సంస్కృతి సర్వోన్నతం

**ఫిబ్రవరి 11న పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ బలిదాన దినం పురస్కరించుకొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఎ ప్రొఫైల్ అన్న గ్రంథంలోని భాగం జనసందేశ్ పాఠకుల కోసం**



జీవితాన్ని సమగ్రంగా చూడడం భారతీయ సంస్కృతి విశిష్టత. దానికి సమగ్ర దృక్కోణం ఉంది. ఇందులో ఒక భాగం గురించి మాత్రమే ఆలోచించడం నిపుణులకు ఉపయోగపడవచ్చు. కాని ఆచరణరీత్యా ఇది భావ్యం కాదు. జీవితాన్ని భిన్న పార్శ్వాలుగా చూడడం పశ్చిమ దేశాలలో ఉన్న ప్రధానమైన లోపం. ఆ తర్వాత వాటిన్నింటినీ కలుపుతూ అతుకులు వేస్తారు.

### ఒకే సంస్కృతి

మనది ఒకే సంస్కృతి.బహుళ సంస్కృతులు అన్న మాట ఈ దేశాన్ని ముక్కలు ముక్కలు చేసి సర్వనాశనం చేస్తుంది. అందువల్ల ముస్లిం లీగ్ రెండు సంస్కృతుల సిద్ధాంతం, కాంగ్రెస్ నర్మ గర్భంగా ప్రవచిస్తున్న బహుళ సంస్కృతుల నినాదం, కమ్యూనిస్టులు చెప్పే బహుళ సంస్కృతుల సిద్ధాంతం కూడా తప్పుడు వాదనలే. ఇప్పటి వరకు మన దేశంలో బహుళ సంస్కృతి అన్న సిద్ధాంతమే చెలామణి అయింది. దీనికి భిన్నమైన వాదాన్ని మతతత్వవాదం అని ఈసడించారు. కాని ఇప్పుడు కాంగ్రెస్‌లోని పండితులు కూడా తమ పొరపాటును అంగీకరిస్తున్నారు. ఒకే సంస్కృతి అన్న సూత్రాన్ని ఆమోదిస్తున్నారు. ఒకే సంస్కృతి అన్న భావనే మన దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడగలుగుతుంది. సమస్యలను పరిష్కరించగలుగుతుంది.

సంస్కృతిని మనం జాతీయ దృక్పథంతో చూడాలి. అదే మన స్వభావం. స్వతంత్రతే సంస్కృతికి కీలకం. సంస్కృతికి స్వతంత్రతే పునాది కాకపోతే రాజకీయ ఉద్యమాలు దిగజారిపోతాయి. స్వార్థ ప్రయోజనాలు రాజ్యమేలుతాయి. సంస్కృతిని వ్యక్తం చేయడానికి ఉపకరణంగా ఉంటేనే స్వాతంత్ర్యానికి అర్థం అవుతుంది. అలాంటి వ్యక్తీకరణ మన పురోగమనానికి తోడ్పడడమే కాకుండా దాని కోసం ప్రయత్నించడం ఆనందాన్నిస్తుంది.

### సాంస్కృతిక స్వేచ్ఛ

ఆర్థిక స్వాతంత్ర్యంతో పాటు సామాజిక, సాంస్కృతిక స్వాతంత్ర్యం కూడా అవసరం. జాతి ఆత్మను వ్యక్తీకరించడానికి ఒక జాతి సృష్టించే సామాజిక వ్యవస్థలు అడ్డంకులుగా మారితే జాతి పురోగమనం కుంటుపడుతుంది. జాతి ప్రయోజనాల కోసం వాటిని విడనాడాల్సి వస్తుంది. ఒక దశలో సబబుగా అనిపించిన మార్గాలు మరో దశలో ఉపయుక్తం కాకపోవచ్చు. పురోగతికి అనుసరించే మార్గాలు ఆయా దశలకు అనుగుణంగా ఉండాలి. పాత మార్గాలనే అనుసరించడం వల్ల స్వాతంత్ర్యాన్నే కోల్పోవాల్సి రావచ్చు. ఒక నిర్దిష్ట సమయంలో స్వాతంత్ర్యం అనేక అంశాల సమాహారంగా ఉపకరిస్తుంది.

### సంస్కృతి ద్వారా జాతీయత

భారతీయ ఆత్మను అవగాహన చేసుకోవాలంటే ఈ దేశాన్ని రాజకీయ, ఆర్థిక దృక్కోణంతో చూస్తే కుదరదు. సాంస్కృతిక దృష్టితో చూడాల్సిందే. భారతీయత సంస్కృతి ద్వారా వ్యక్తం అవుతుందే తప్ప రాజకీయాల వల్ల కాదు. మనం ప్రపంచానికి అందించదగింది ఏమైనా ఉంది అంటే అది సాంస్కృతిక సహనశీలతే. విధి నిర్వహణకు అంకితం కావడమే.

### త్రివిధ లక్ష్యం

ఎన్నో ఏళ్ల పోరాటం అనంతరం భారత్‌కు బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం దక్కింది. ఎట్టి పరిస్థితిలోనూ ఈ స్వాతంత్ర్యాన్ని కోల్పోలేం. మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునే శక్తి సంపాదించడం మొట్టమొదటి లక్ష్యం. ప్రజాస్వామ్య ప్రభుత్వం రెండవ లక్ష్యంగా ఎంచుకున్నాం. ప్రజాస్వామ్యానికి అడ్డు తగిలే ఏ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాన్నీ ఆమోదించలేం. మూడవది మనకు జీవితంలో కొన్ని సాంస్కృతిక విలువలు ఉన్నాయి. ఇవే మన జీవితానికి, జాతి జీవితానికి కూడా మూలం. ఇవి ప్రపంచానికీ విలువైనవే. వీటిని సమస్త ప్రపంచానికి తెలియజెప్పడం మన జాతీయ లక్ష్యం కావాలి. ఈ సంస్కృతిని కాదని మనం సాధించే ఏ భౌతిక అభివృద్ధి అయినా నిజానికి అభివృద్ధి కానేరదు.

### జాతి అంటే ఏమిటి?

ఉమ్మడి లక్ష్యంతో, ఆదర్శంతో, దీక్షతో ఒక భూభాగంలో నివసిస్తూ దాన్ని మాతృభూమిగా పరిగణిస్తే అదే జాతి అవుతుంది. ఈ రెండింటిలో ఏది లేకపోయినా, లేదా ఆదర్శం లేకపోయినా అది జాతి కాదు. జాతికి నాలుగు ప్రధానాంశాలు ఉండాలి. మొదటిది భూభాగం లేదా ప్రజలు. దాన్నే దేశం అంటాం. రెండవది ఉమ్మడి జీవితం. మూడవది రాజ్యాంగం. దీన్ని ధర్మం అనడం మరింత సముచితంగా ఉంటుంది. నాల్గవది జీవితానికి నిర్దిష్టమైన ఆదర్శం. ఈ నాలుగు అంశాల సమాహారమే జాతి. శరీరం, మేధ, తెలివితేటలు, ఆత్మ కలిస్తే మనిషి లేదా వ్యక్తి అయినట్టే దేశం, సంకల్పం, ధర్మం, ఆదర్శం కలిస్తేనే జాతి అవుతుంది.

### జాతి శాశ్వతం

జాతి శాశ్వతం. జాతి లక్ష్యాలు సాధించడానికే రాజ్య వ్యవస్థ ఏర్పాటవుతుంది. రాజ్య వ్యవస్థ ఏర్పడడానికి రెండు కారణాలు ఉంటాయి. ఒకటి జాతి జనుల్లో ఏదైనా వక్రీకరణ జరిగినప్పుడు రాజ్య వ్యవస్థ అవసరం అవుతుంది. అలాంటి స్థితిలో పరిస్థితిని అదుపు చేయడానికి రాజ్యవ్యవస్థ అవసరం అవుతుంది. ఉదాహరణకు గొడవలే లేకపోతే పోలీసుల అవసరమే లేదు. కలహం జరిగితే వెంటనే పోలీసులను పిలుస్తాం. రాజ్య వ్యవస్థ అవతరణకు రెండవ కారణం సమాజంలో సంక్లిష్టత ఏర్పడితే దాన్ని చక్కదిద్దడానికి రాజ్యవ్యవస్థ అవసరమవుతుంది. సమాజంలోని శక్తిమంతమైన, సంపన్నమైన, సమృద్ధిగా వనరులు ఉన్న వారు బలహీనులను, నిస్సహాయులను, పేదలను దోపిడీ చేయకుండా చూడడానికి రాజ్య వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. ఈ రెండు కారణాలే రాజ్యవ్యవస్థ అవతరణకు దోహదం చేస్తాయి. సమాజంలో చొరబడ్డ అవకతవకలను సరిదిద్దడానికి, తప్పు చేస్తే శిక్షించి శాంతి నెలకొల్పడానికి, సమాజంలోని సంక్లిష్టతను పరిష్కరించడానికి అందరూ న్యాయవ్యవస్థకు కట్టుబడి ఉండాలి. సమాజంలోని ప్రతి వ్యక్తి జీవితం గౌరవప్రదంగా, సుఖమయంగా సాగేట్టు చూడడమే రాజ్యవ్యవస్థ బాధ్యత. రాజ్యవ్యవస్థ ఇతర జాతులతో సంబంధాలు ఏర్పరచాలి. విదేశీ దాడుల నుంచి కాపాడాలి. ఈ రెండు విధులు సక్రమంగా నిర్వర్తించేటట్టు చూడడమే రాజ్యవ్యవస్థకు ఉన్న మూడవ కర్తవ్యం. ■


సంస్మరణ

## విజయరాజే సింధియా:

# గొప్ప జాతీయతావాది

**జనవరి 25న విజయరాజే సింధియా జయంతి**

ప్రస్తుత మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో విజయరాజే సింధియా 1919లో జన్మించారు. ఆమె తండ్రి మహేంద్ర సింగ్ ప్రభుత్వ అధికారి. ఆయన రెండవ భార్య చూడా దేవేశ్వరీ దేవి మొదటి సంతానం విజయరాజే సింధియా. జన్మించినప్పుడు విజయరాజే పేరు లేఖ దివ్యేశ్వరి దేవి. ఆమె తండ్రి రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ కలెక్టరుగా పని చేసే వారు. ఆమె తల్లి నేపాల్‌లో పలుకుబడిగల రాణా కుటుంబానికి చెందినది. విజయరాజే జన్మిచినప్పుడే ఆమె తల్లి మరణించారు. ధ్యానేంద్ర సింగ్ ఆమె సోదరుడు. ఆయన మాయా సింగ్‌ను పెళ్లాడారు. 1941లో లేఖకు 22వ ఏట అప్పటికి సుసంపన్నమైన, విశాలమైన గ్వాలియర్ మహారాజు జీవాజిరావు సింధియాతో వివాహమైంది. దంపతుల జాతక చక్రం ప్రకారం లేఖకు విజయరాజే సింధియా అన్న పేరు పెట్టారు.



విజయరాజే సింధియాకు మొదట భారతీయ జనసంఘ్‌తో ఆ తర్వాత బిజెపితో సన్నిహిత సంబంధం ఉండేది. 1957లో మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ చేసి గెలవడం ద్వారా ఆమె 1957లో రాజకీయ రంగప్రవేశం చేశారు. ఆ తర్వాత అయిదేళ్లకు ఆమె మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా గ్వాలియర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1967లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి గుణ నియోజకవర్గం నుంచి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా మూడోసారి లోకసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆమె భారతీయ జనసంఘ్‌లో చేరి రాష్ట్ర రాజకీయాల కోసం లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. జనసంఘ్ అభ్యర్థిగా కరేరా నియోజకవర్గం నుంచి మధ్యప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. 1971లో ఇందిర అనుకూల పవనాలను అధిగమించి జనసంఘ్ గ్వాలియర్ ప్రాంతంలోని మూడు నియోజకవర్గాలలో విజయం సాధించింది. విజయరాజే సింధియా భిండ్ నుంచి ఎన్నికయ్యారు. వాజ్‌పేయి గ్వాలియర్ నుంచి, మాధవరావు సింధియా గుణ నుంచి లోకసభకు ఎన్నికయ్యారు. మాధవరావ్ సింధియా తర్వాత జనసంఘ్ నుంచి నిష్క్రమించారు. 1977, 1984 ఎన్నికలలో విజయరాజే సింధియా పోటీ చేయలేదు. 1980లో రాయబరేలీ నుంచి పోటీ చేసి ఇందిరాగాంధీ చేతిలో ఓడి పోయారు. 1989లో ఆమె బిజెపి అభ్యర్థిగా గుణ నుంచి లోకసభలో ప్రవేశించారు. 1991, 1996, 1998లో అదే నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వృద్ధాప్యం వల్ల 1999 ఎన్నికలలో పోటీ చేయలేదు.

ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ ఆమెను అరెస్టు చేయించారు. తోటి రాజమాత గాయత్రీ దేవీతో కలిసి తీహార్ జైలులో ఉన్నారు. 1980లో బిజెపి ఆరుగురు ఉపాధ్యక్షులలో ఒకరిగా నియమితులైన తర్వాత విజయరాజే సింధియా జాతీయ రాజకీయాలలో ప్రముఖ స్థానం ఆక్రమించారు. రామజన్మభూమి ఉద్యమంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె నిఖార్సైన జాతీయతావాది. 1998 వరకు ఆమె బిజెపి ఉపాధ్యక్షులుగా ఉన్నారు. అనారోగ్య కారణాల వల్ల ఆ పదవి నుంచి తప్పుకొని ఎన్నికల రాజకీయాల నుంచీ వైదొలగారు. 2001లో ఆమె మరణించారు. బిజెపి మాతృస్థానంలో ఉన్న ఒక నాయకురాలిని కోల్పోయిందని ఆమె మృతిని జాతీయ పత్రికలు అభివర్ణించాయి.

**–జనసందేశ్ ప్రతినిధి**



రాజ్యసభలో ట్రిపుల్ తలాక్ బిల్లును అడ్డుకున్నందుకు నిరసనగా నల్గొండలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సయ్యద్ పాషా, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి, సాంబయ్య, రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, బాషిర్, మజీద్, షరీఫ్ తదితరులు



పరోపకారమే పుణ్యం, పర పీడనమే పాపం. – శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వామి

జనవాణి

# చదువుల తల్లికి అసోం బిజెపి ప్రభుత్వ నీరాజనం

• సుధా కస్తూరి

ప్రభుత్వం అంటే ప్రజలకు చేరువగా పాలన. ప్రభుత్వం అంటే పాలనను నిరంతరం నియమితంగా సమీక్షించడం. చేస్తున్న పనిని మరింత మెరుగుపరిచే దిశగా అనునిత్యం ప్రయత్నించడం. చాలా సందర్భాల్లో అద్భుతమైన పథకాలు కాగితాల్లో దాగుండిపోతాయి. లబ్ధిదారులకు చేరవు. కాబట్టి పాలకుల అతి పెద్ద బాధ్యత చేపట్టిన కార్యక్రమాల అమలు ఎలా ఉందన్నది తెలుసుకోవడం, క్షేత్ర స్థాయిలో అమలుపై వాస్తవాధారిత సమీక్ష చేపట్టడం, అత్యున్నత స్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకూ కార్యక్రమం అమలయ్యే తీరును పరిశీలించడం చాలా అవసరం. ఇలాంటి ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని అసోంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టింది.

### గుణోత్సవ్ అంటే..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలు, టీ తోటల యజమానులు కార్మికుల పిల్లల కోసం నిర్వహించే స్కూళ్లలో వనరులు, వసతులు, విద్యా ప్రమాణాలు, వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసేందుకు అక్కడి రాష్ట్ర విద్యాశాఖ గుణోత్సవ్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. దీని లక్ష్యం పరిస్థితుల అధ్యయనమే కాదు, నాణ్యతాప్రమాణాల మెరుగుదల. ఈ కార్యక్రమంలో స్కూళ్ల భవనాలు, వసతులు, విద్యా ప్రమాణాలు, స్కూలు వాతావరణం, బోధనేతర కార్యక్రమాలు, సమాజ భాగస్వామ్యం, ఉపాధ్యాయుల లభ్యత వంటి అనేకానేక అంశాలను అధ్యయనం చేస్తారు. ఈ పనిని ఏడాదిలో రెండు సార్లు మూడేసి రోజుల పాటు చేస్తారు.

### ఎవరెవరు పాల్గొంటారు?

రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి, ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో వరకు అన్ని స్థాయిల అధికారులకు స్కూళ్లను కేటాయిస్తారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులందరూ దీనిలో పాల్గొంటారు. ఒక్కొక్క అధికారి మూడేసి స్కూళ్లను సందర్శించి, ఉదయం ప్రార్థన నుంచి స్కూలు మూసే వరకూ స్కూల్లోనే ఉండి, తరగతులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి, పరిస్థితులను అధ్యయనం చేసి ఒక నివేదికను రూపొందిస్తారు. ప్రతి అధికారి పిల్లలకు పాఠాలు చెబుతారు. పిల్లల తల్లిదండ్రులు, ఊరి పెద్దలతో కూడా సమావేశమవుతారు.

తొలిదశ ఏప్రిల్ 4 నుంచి ఏప్రిల్ 7, 2017లో జరిగింది. రెండోదశ అక్టోబర్ 2017లో జరిగింది. రెండో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకూ దృష్టిని కేంద్రీకరిస్తారు. తొలిదశలో ఎనిమిది జిల్లాలను ఎంచుకున్నారు. మూడో దశ జనవరి 3 నుంచి 7, 2018 వరకూ జరిగింది.

### మూల్యాంకనం జరిగే తీరు

పాఠ్యాంశాల బోధన, విద్యార్థుల స్థాయి, విద్యాప్రమాణాలకు 60 శాతం మార్కులుంటాయి. ఇందులో పిల్లల చదివే సామర్థ్యం, వ్రాత, అంకెలపై పట్టు వంటి అంశాలను పరిశీలిస్తారు. బోధనేతర కార్యక్రమాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, ఆట పాటలకు 20 శాతం మార్కులుంటాయి. వనరులు, వసతులు, మౌలిక సదుపాయాలకు 10 శాతం మార్కులుంటాయి. స్కూలు నిర్వహణలో ప్రజల భాగస్వామ్యానికి 10 శాతం మార్కులుంటాయి. అధికారులు కేవలం సమీక్షించడమే కాక, ఉపాధ్యాయులకు సలహాలు ఇవ్వడం, నిర్వహణను మెరుగుపరిచే సూచనలు ఇవ్వడం వంటి పనులు చేస్తారు.

### లక్ష్యం ఏమిటి?

ఈ గుణోత్సవ్ ద్వారా ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులో ఏ స్థాయిలో ఉన్నాడన్నది రెండు నుంచి ఎనిమిదో తరగతి వరకూ మూల్యాంకనం చేస్తారు. ప్రభుత్వం వద్ద ప్రతి విద్యార్థి ప్రగతికి సంబంధించిన నివేదిక ఉంటుంది. విద్యార్థి విద్యాభ్యాసంలోని లోపాలు, లోటుపాట్లపై అవగాహన లభిస్తుంది. వీటి ఆధారంగా దిద్దుబాటు చర్యలు చేపట్టడానికి వీలవుతుంది. విద్యార్థులు చదువు మానేయడం, స్కూలుకి రాకపోవడం వంటివి తగ్గుతాయి. సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాధికారుల మధ్య విద్యాబోధన విషయంలో సమన్వయం పెరుగుతుంది. పరీక్షల ఫలితాలు వెలువడ్డ ఏడు రోజుల లోపు విద్యార్థుల ప్రగతి నివేదికలు తల్లిదండ్రులకు చేరేలా ఏర్పాట్లు జరిగాయి.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే గుణోత్సవ్ ఫేస్‌బుక్ పేజీలో, విద్యాశాఖ మంత్రి హిమాంత బిశ్వ శర్మ ట్విట్టర్ హ్యాండిల్‌లో, గుణోత్సవ్ వెబ్‌సైట్‌లో ప్రతి అధికారి పర్యటనకు సంబంధించిన ఫోటోలు అప్‌లోడ్ చేశారు. దీనితో ఈ సమీక్షా కార్యక్రమాన్ని ప్రజలు నేరుగా తెలుసుకోవడానికి వీలుపడుతుంది.

### ఇప్పటి వరకూ జరిగిందేమిటి?

తొలి దశలో రాష్ట్రంలోని 12,286 స్కూళ్లను గుణోత్సవ్‌లో భాగంగా పరిశీలించారు. వీటిలో 25 శాతం స్కూళ్లు ఏ గ్రేడ్‌లో ఉన్నాయి. అంటే 75 శాతం మార్కులను సాధించాయి. 7,15,930 మంది విద్యార్థులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. 23 శాతం స్కూళ్లు డీ గ్రేడ్‌లో ఉన్నాయి. అంటే వాటి పనితీరు చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉంది.

రెండో దశలో 18,811 స్కూళ్లను 6511 మంది అధికారులు తనిఖీ చేశారు. వీటిలో 1672 స్కూళ్లు ఏ ప్లస్ గ్రేడ్‌లో, 5480 ఏ గ్రేడ్‌లో, 6948 బి గ్రేడ్‌లో, 3638 సీ గ్రేడ్‌లో, 1974 డీ గ్రేడ్‌లో ఉన్నట్టు వెల్లడైంది. మొత్తం 11,20,960 మంది విద్యార్థులను పరీక్షించారు. రెండో దశలోని స్కూళ్లు ఎక్కువగా గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్నాయి. గుణోత్సవ్‌లో రాష్ట్రంలో 9102 తరగతి గదులు కావాలని, ఉన్న తరగతి గదుల్లో 8178 పార్టిషన్లు కావాలనీ వెల్లడైంది.

మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను, ఉపాధ్యాయ వర్గాన్ని ఒక్క తాటిమీదకి తేవడం గుణోత్సవ్ ప్రత్యేకత. ఆరు నెలలకొకసారి జరిగే ఈ నిరంతర మూల్యాంకనం ద్వారా విద్యారంగాన్ని మెరుగుపరిచే దిశగా బిజెపి ప్రభుత్వం అసోంలో ప్రయత్నిస్తోంది. ఈ విలక్షణ కార్యక్రమాన్ని మన తెలుగు రాష్ట్రాలూ అమలు చేస్తే బాగుంటుంది కదా? ■

ఏకాత్మత

# రాజ్యం కూడా కుటుంబంవలె ఒక సంస్థే!

● శివరాం





జాతి సంస్కృతిని చితి ప్రభావితం చేస్తుంది. ఒక ఉదాహరణగా మహాభారత కథను చూద్దాం. కౌరవులు ఓడిపోయారు. పాండవులు గెలిచారు. కాని, పాండవులు ధర్మాత్ములు అనటం ఎందుకు? ఇదేదో రాజ్యం కోసం జరిగిన యుద్ధం అని, అనుకోలేం ఎందుకని?

### చితి సంస్కృతి ధర్మం

ధర్మరాజును కీర్తించడం, దుర్యోధనుడిని తప్పుబట్టడం రాజకీయ కారణాల వల్ల కాదు. కృష్ణుడు ఆనాడు అధికారంలో ఉన్న రాజు, తన మేనమామ అయిన కంసుణ్ణి చంపాడు. దీన్ని ఒక తిరుగుబాటు అనకుండా కృష్ణుడిని భగవంతుని అవతారమని, కంసుణ్ణి అసురుడు అని అంటాం. లంకపై దాడి సల్పిన రామునికి రావణుడి సోదరుడైన విభీషణుడు సాయం చేశాడు. అతడు చేసిన దాన్ని రాజ ద్రోహం అనకుండా అపూర్వం అని, ఘనకార్యం అని తేల్చాం. తదనంతర కాలంలో జయచంద్రుడు చేసినట్లే విభీషణడు లంక రాజు అయిన అతని అన్నకు ద్రోహం చేశాడు. కాని అతన్నెవరూ ద్రోహి అనలేదు. అతని ప్రవర్తన మెప్పు బడసింది, అతని చర్యలు గొప్ప కీర్తిని పొందాయి. రావణుని చేష్టలకు తిరస్కారం మిగిలింది. ఎందుకని? దీని వెనుక ఉన్నది రాజకీయ కారణాలు కాదు.

ఒక చర్య మంచి చెడులను నిర్ణయించే ప్రమాణమే "చితి". ప్రకృతిలో చితికి అనుగుణంగా ఉన్నదని దేన్నయినా ఆమోదిస్తే అది సంస్కృతిలో కలుస్తుంది. ఇవి పెంపు చేయవలసిన విషయాలు. "చితి"కి వ్యతిరేకమైన దాన్ని వికృతిగా వదిలేయడం, అనవసరమైన వాటిని తప్పించడం జరుగుతుంది. ఆమోదించదగినదా, కాదా అని ప్రతి చర్యను, ధోరణిని పరీక్షించే గీటురాయి "చితి". జాతి ఆత్మ "చితి".

ఈ చితి యొక్క బలంపైనే ఒక జాతి పుడుతుంది. దాని బలం, మగటిమి ఆ జాతిలోని ప్రతి మహనీయుని చర్యలలో ప్రదర్శిత మవుతుంది. జాతి ఆత్మ అయిన "చితి"ని ముందుకు తేవడంలో వ్యక్తి కూడా ఒక ఉపకరణమే. అందువల్ల వ్యక్తి తన స్వంత "స్వ"కు మాత్రమే కాక తన జాతికీ ప్రాతినిధ్యం వహిస్తాడు. అంతమాత్రమే కాక జాతి లక్ష్య సాధనకు ఏర్పడిన పలు వ్యవస్థల్లో కూడా అతను అలాగే మెలగుతాడు. కనుక అతను వీటికీ ప్రాతినిధ్యం వహిస్తాడు. ఇంతకంటే పెద్దవైన మానవ జాతి వంటి సమూహాలకు కూడా అతను ప్రతినిధే. క్లుప్తంగా చెప్పాలంటే వ్యక్తికి బహుముఖాలు ఉంటాయి గాని అవి సంఘర్షించేవి గాక సహకారం గలవి. వాటిల్లో ఐక్యత, సామరస్యం ఉన్నది.

మానవ జాతిలోని వివిధ ఆదర్శాలలో ఈ పరస్పర పరిపూరక ప్రకృతిని, వాటి ముఖ్యమైన సామరస్యాన్ని గుర్తించి, దాని ఆధారంగా శాసనాలు రూపొందించాలి. తద్వారా సమన్వయ రాహిత్యాన్ని తొలగించి, పరస్పర ఉపయోగితను, సహకారాన్ని పెపొందించే వ్యవస్థ మాత్రమే సుస్థిర అభివృద్ధిని స్థిరపరచి, మానవజాతికి శాంతి ఆనందాలను ఇవ్వగలదు.

### జాతీయ అవసరాలను తీర్చే సంస్థ

డార్విన్ సిద్ధాంతం ప్రకారం జీవరాశి ప్రత్యేక పరిస్థితులకు తగినట్లు వేర్వేరు అవయవాలను రూపొందించు కుంటుంది. ఈ విషయాన్ని స్వల్ప భేదంతో మన శాస్త్రాల్లో – జీవితాన్ని సాగించుటకు అవసరమనిపించిన వివిధ అంగాలను "ప్రాణ" శక్తి సాయంతో ఆత్మ నిర్మించుకుంటుంది అని, చెప్పారు. దేహంలో ఆత్మ వివిధ అవయవాలను నిర్మించుకున్నట్లే జాతీయ లక్ష్యాల సాధన పరికరాలుగా జాతిలో అనేక అంగాలు నిర్మితమయ్యాయి. ఒక కర్మాగారంలో భవన, యంత్ర, ఉత్పత్తి, నిర్వహణ వగైరా విభాగాలు ఉన్నట్లే జాతులు కూడా వివిధ విభాగాలను సంస్థల పేర ఏర్పరచుకున్నాయి. ఈ సంస్థలు ఒక జాతి అవసరాలు తీర్చడానికి సృష్టించబడినవి. కుటుంబం, కులాలు, వృత్తి సంఘాలు వగైరాలు ఇలాంటి సంస్థలు. ఆస్తి, వివాహం కూడా వ్యవస్థలే. మొదట్లో వివాహాలు లేవు. తరువాత ఒక రుషి పెండ్లిని అలవర్చి, ఈ వివాహ వ్యవస్థను సృష్టించాడు. గురుకులం, రుషికులం కూడా సంస్థలే. అదేవిధంగా రాజ్యం కూడా ఒక సంస్థే. దాన్ని జాతి సృష్టించింది. ■

## గమనిక

పాఠకుల సౌలభ్యం కోసం జనసందేశ్ పక్ష పత్రిక ఈ-మ్యాగజైన్ రూపంలోనూ అందుబాటులోకి వచ్చింది. http://www.bjptelangana.org/ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి జనసందేశ్(ఈ-బుక్) ట్యాబ్‌ను ప్రెస్ చేస్తే గత 10 సంచికలకు సంబంధించిన తేదీలు కనిపిస్తాయి. కావాల్సిన సంచికను ఎంచుకొని క్లిక్ చేస్తే ఈ-మ్యాగజైన్ తెరుచుకుంటుంది. అవసరమైతే పాఠకులు ఈ ఈ-మ్యాగజైన్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తర్వాత కూడా చదువుకోచ్చు.

–ఎడిటర్



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద




## ఎన్నికల బాండ్లు:

# విరాళాల సేకరణలో పారదర్శకత



అరుణ్ జైట్లీ
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి

భారత్ ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. గత ఏడు దశాబ్దాల కాలంలో వివిధ వ్యవస్థలను పటిష్టం చేసినప్పటికీ రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చే విధానంలో పారదర్శకత తీసుకురాలేకపోయాం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, రాజకీయ పార్టీలు అత్యంత మౌలికమైనవి. ఎన్నికలకు డబ్బు ఖర్చు అవుతుంది. పని చేయడానికి రాజకీయ పార్టీలకు చాలా డబ్బు అవసరం. దేశ మంతటా రాజకీయ పార్టీలకు కార్యాలయాలు ఉంటాయి. సిబ్బంది జీతాలు, ప్రయాణ ఖర్చులు, నిర్వహణ వ్యయం ఎక్కువే. ప్రతి సంవత్సరం పార్లమెంటు ఎన్నికలో, శాసనసభల ఎన్నికలో జరుగుతూనే ఉంటాయి. ఎన్నికల ప్రచారం, యాత్రలు, ప్రయాణాల కోసం అభ్యర్థులు, రాజకీయ పార్టీలు డబ్బు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఈ ఖర్చులు వందల కోట్ల రూపాయాలు అవుతాయి. అయితే రాజకీయ వ్యవస్థ విరాళాల సేకరణలో పారదర్శక విధానం లేదు.

రాజకీయ పార్టీలు విరాళాల మీద ఆధారపడి ఉంటాయి. ఈ విరాళాలు చిన్నవీ కావొచ్చు. పెద్దవీ కావొచ్చు. కార్యకర్తలు, సానుభూతిపరులు, చిన్న చిన్న వ్యాపారులు, పెద్ద పారిశ్రామికవేత్తలు మొదలైన వారందరూ రాజకీయ పార్టీలకు విరాళాలు ఇస్తారు. ఈ విరాళాలు నగదు రూపంలో ఉంటున్నాయి. ఖర్చు కూడా నగదు రూపంలోనే ఉంటుంది. విరాళాలిచ్చే వారు తమ పేరు బయటపెట్టక పోవచ్చు. లేదా మారు పేర్లతో ఉండవచ్చు. ఎంత విరాళం ఇచ్చిందీ బయటకు రాదు. గుర్తు తెలియని వారి నుంచి అనుమానాస్పదమైన డబ్బు విరాళంగా అందుతుంది. అది పూర్తిగా దాపరికంతో కూడిన వ్యవహారం. చాలా రాజకీయ పార్టీలకు ఇంతవరకు ఉన్న వ్యవస్థ బాగానే ఉంది. ఇదే పద్ధతి కొనసాగాలనుకుంటారు. అందువల్ల ప్రత్యామ్నాయ వ్యవస్థను నీరుగార్చాలని చూస్తున్నారు. రాజకీయ పార్టీల విరాళాల విధానాన్ని ప్రక్షాళన చేయడానికి ఉద్దేశించిందే కొత్తగా తీసుకొచ్చిన విధానం.

రాజకీయ పార్టీల విరాళాల విధానాన్ని ప్రక్షాళించడానికి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం గణనీయమైన చర్య తీసుకుంది. ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించి రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలను ఖర్చు కింద పరిగణించి, విరాళాలిచ్చే వారికి పన్ను రాయితీ ఇచ్చారు. రాజకీయ పార్టీ నిర్దిష్టమైన పద్ధతిలో తనకు అందిన విరాళాల వివరాలు అందజేస్తే పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఎన్నికల కమిషన్ ఎదుట, ఆదాయపు పన్ను శాఖ ఎదుట లెక్కల వివరాలు అందజేస్తే సరిపోయేది. విరాళాలు ఇచ్చే వారు చెక్కు ద్వారా చెల్లిస్తారని ఆశించారు. కొంతమంది ఆ పని చేశారు. కాని ఎంత మొత్తం విరాళం ఇచ్చింది తెలియజేయడానికి సందేహించారు. తమకు ప్రత్యర్థి పార్టీల నుంచి ఇబ్బందులు వస్తాయని భయపడ్డారు. యూపీఏ ప్రభుత్వంలో ఈ చట్టాన్ని మరి కొంత మార్చారు. ఎన్నికల ట్రస్టుకు విరాళాలిచ్చే వీలు కల్పించారు. ఆ ట్రస్టు పార్టీలకు విరాళాలు పంపిణీ చేసేది. కాని దీని వల్ల చెక్కుల ద్వారా ఇచ్చే విరాళాల మొత్తం చాలా స్వల్పంగా ఉండేది.

> **ఇప్పుడున్న పద్ధతి ప్రకారం అయితే విరాళాలిచ్చేది, తీసుకునేది అంతా దాపరికమే. కాని ఎన్నికల బాండ్ల వల్ల ఎంతో కొంత పారదర్శక విధానం వస్తుంది. గత అనుభవాన్ని బట్టి చూస్తే విరాళాలిచ్చే వారికి ఈ పథకం అంత ఆకర్షణీయంగా ఉండదు. అందువల్ల పాత పద్ధతిలో నగదు రూపంలో విరాళాలివ్వడానికే ప్రాధాన్యత ఇస్తారు.**

ఈ సంస్కరణలను కొనసాగించడానికి 2017-18 బడ్జెట్ ప్రసంగంలో విరాళాలు ఇవ్వడానికి అనేక పద్ధతులకు అవకాశం కల్పించాను. చెక్కు ద్వారా విరాళం ఇచ్చే వారికి పన్ను రాయితీ వస్తుంది. దాతలు ఆన్‌లైన్‌లోనూ విరాళాలిచ్చే వారు. నగదు రూపంలో ఇచ్చే విరాళాలు రూ.2000 కన్నా మించకూడదు. దీనికి తోడు ఎన్నికల బాండ్లను కూడా ప్రకటించాను. తద్వారా నిజాయితీగా సంపాదించిన సొమ్ము విరాళం ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.


ఆన్‌లైన్‌లో విరాళాలివ్వడం ఆదర్శవంతమైన పద్ధతి. దీని వల్ల విరాళాలు ఇచ్చే వారి పేరు బయట పడుతుంది కనక మన దేశంలో ఈ పద్ధతి అంతగా ఆమోదయోగ్యం కాలేదు. పార్లమెంటులో ఎన్నికల బాండ్ల పథకం ప్రతిపాదించాను. అప్పుడు నల్లధనం రాజకీయ పార్టీలకు విరాళంగా అందే అవకాశం ఉండదు. విరాళాలు ఇచ్చే వారు బ్యాంకుల నుంచి ఎన్నికల బాండ్లు కొనచ్చు. ఈ బాండ్లు కొనే వారు ఈ విషయాన్ని తమ లెక్కల్లో చూపించాలి. ఈ బాండ్లు 15 రోజులే చెలామణిలో ఉంటాయి. వీటిని ముందే తెలియజేసిన రాజకీయ పార్టీ బ్యాంకు ఖాతాలో మాత్రమే నగదుగా మార్చుకోవడానికి వీలుంటుంది. ప్రతి రాజకీయ పార్టీ తనకు అందిన విరాళాల మొత్తం ఎంతో తెలియజేయాలి. విరాళాలకు సంబంధించిన లావాదేవీలన్నీ బ్యాంకు పత్రాల రూపంలోనే జరుగుతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం అయితే విరాళాలిచ్చేది, తీసుకునేది అంతా దాపరికమే. కాని ఎన్నికల బాండ్ల వల్ల ఎంతో కొంత పారదర్శక విధానం వస్తుంది. గత అనుభవాన్ని బట్టి చూస్తే విరాళాలిచ్చే వారికి ఈ పథకం అంత ఆకర్షణీయంగా ఉండదు. అందువల్ల పాత పద్ధతిలో నగదు రూపంలో విరాళాలివ్వడానికే ప్రాధాన్యత ఇస్తారు. ఏ రాజకీయ పార్టీకి ఎంత విరాళం ఇచ్చింది దాతలకే తెలుస్తుంది.

ఇప్పుడు విరాళాలివ్వడానికి మూడు పద్ధతులున్నాయి. చెక్కు, ఆన్‌లైన్ లేదా ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలివ్వవచ్చు. ఈ మూడు పద్ధతులూ స్వచ్ఛమైన డబ్బు విరాళం ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. రాజకీయ పార్టీల విరాళాల విషయంలో సూచనలు పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆచరణ సాధ్యం కాని సూచనల వల్ల నగదుకు ప్రాధాన్యం ఉండే విధానాన్ని మెరుగుపరచలేం. అలాంటి సూచనలు లోపభూయిష్టమైన విధానాన్ని మరింత పటిష్టం చేస్తాయి. ■

ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. - జగన్నాథ పండితుడు




# సమైక్యమై సాధించడమే మోదీ విధానం



ఎం.జే.అక్బర్
కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి

స్వామి వివేకానందను అభిమానించే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్త్రీ పురుష సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. ముమ్మారు తలాక్ అని విడాకులు ఇవ్వడానికి వీలు లేకుండా బిల్లు తీసుకు రావడం, ముస్లిం మహిళలు తోడు లేకున్నా హజ్ యాత్రకు వెళ్లడానికి వీలు కల్పించడం తదితర చర్యలన్నీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తీసుకున్న చర్యలే. జాతి, కుల, లింగ సమాన త్వానికి మహమ్మద్ ప్రవక్త ప్రతీక అని వివేకానంద అభివర్ణించారు. ఇప్పుడు ఆయన శిష్యుడు ఆ మాటలను గుర్తు చేసుకుంటున్నారు.

నవభారత నిర్మాణం సాధ్యం కావాలంటే మహిళాభ్యుదయం కీలకం అని వివేకానంద చెప్పారు. "ఒక జాతి అభివృద్ధికి ఆ దేశంలో మహిళలను ఎలా చూస్తున్నారన్నదే సంకేతం" అని వివేకానంద అన్నారు. వివేకానంద మాటలకు అనుగుణంగానే 2014 మేలో మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో మార్పు మొదలైంది.

సబ్కా సాథ్-సబ్కా వికాస్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే. కులం, జాతి, లింగ, సంపద మధ్య అంతరాల నిర్మూలనే సామాజిక విముక్తికి సోపానం. జనధన్ పథకం ద్వారా 30 కోట్ల మంది బ్యాంకు ఖాతాలు తెరిచారు. వీరు ఇంతకుముందు బ్యాంకు ముఖమే చూడలేదు. ఈ పథకం మధ్య దళారుల పాత్ర తొలగించింది. డబ్బు నేరుగా ప్రజలకే అందుతోంది. జనధన్ మహిళలకు బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారాలను తెరిచింది. జనధన్ ఖాతాలలో 53 శాతం మహిళలవే. బతకడానికే పాకులాడే దళిత, గిరిజన, వెనకబడిన వర్గాల మహిళలు తొలిసారి బ్యాంకు ఖాతాలు తెరిచారు. బ్యాంకు ఖాతాల వల్ల వీరికి ఆర్థిక సాధికారికత దక్కింది. బ్యాంకు ఖాతాలు తెరిచిన మహిళలు తర్వాతి దశలో 'ముద్ర' రుణాలు తీసుకోగలుగుతారు.

ముద్ర పథకం కింద ఇచ్చిన రుణాలలో మహిళలకే 75 శాతం రుణాలు దక్కాయి. ఈ అవకాశాన్ని, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అసరాగా చేసుకుని మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించారు. ఈ వ్యాపారాలు రెండు కోట్ల రూపాయాల వరకు ఉన్నాయి. గత రెండేళ్లలో అత్యంత పేద కుటుంబాలకు చెందిన మహిళలు గ్రామీణ జీవనోపాధి మిషన్ నుంచి రూ.51,000 కోట్ల రుణాలు తీసుకున్నారు. పేదలకు గృహవసతి పథకంలో ఇంటి యజమానురాలిగా మహిళ పేరు మీదే అప్పు తీసుకోవచ్చు. భార్యతో కలిసి భర్త కూడా ఆ ఇంటి యాజమానులుగా ఉంటారు. భర్తను కోల్పోయిన స్త్రీనో, పెళ్లి కాని మహిళో అయితే తప్ప ఇంటి యాజమాన్య హక్కులు భార్యా భర్తలిద్దరికీ ఉంటాయి.

స్వచ్ఛ భారత్ పథకంతో గ్రామీణ పారిశుద్ధ్యం 71 శాతం నుంచి 93 శాతానికి పెరిగింది. 1,472 నగరాలు బహిరంగ మల విసర్జన రహితంగా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. మరుగుదొడ్లు లేక మహిళల ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో 2014 స్వాంతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించిన మోదీ అందరినీ ఆశ్చర్య పరిచారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సహాయం అందించారు. ఈ పథకాల వల్ల తల్లులు శిశు జననాలను నమోదు చేయిస్తారు. దీంతో ప్రాణాంతకమైన వ్యాధులకు టీకా మందులు, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఇటీవల సవరించిన చట్టం ప్రకారం మహిళలకు ప్రసూతి సెలవులు 26 వారాల పాటు ఇస్తున్నారు. 50 మంది కన్నా ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు ఉండే చోట శిశు సంరక్షణాలయాలు ఏర్పాటు అవుతున్నాయి. ఉజ్వల పథకం కింద 3.12 కోట్ల కన్నా ఎక్కువ మంది మహిళలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు అందాయి. దీని వల్ల మహిళలు పొగ చూరే చోట వంట చేయాల్సిన అగత్యం తప్పింది. మహిళల భద్రతకు కోసం వన్ స్టాప్ సెంటర్లు, నిర్భయ నిధి మొదలైన వాటిని విస్తృత పరిచారు. బాధితులకు నష్ట పరిహారం పెంచారు. 900 రైల్వే స్టేషన్లలో సీసీటీవీల ద్వారా 24 గంటల భద్రత కల్పిస్తున్నారు.


> **వివేకానంద మాటలకు అనుగుణంగానే 2014 మేలో మోదీ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశంలో మార్పు మొదలైంది. సబ్కా సాథ్-సబ్కా వికాస్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసమే. కులం, జాతి, లింగ, సంపద మధ్య అంతరాల నిర్మూలనే సామాజిక విముక్తికి సోపానం.**

బాధిత మహిళలను ఆదుకోవడానికి పోలీసు శాఖలో మరింత మంది మహిళలను నియమిస్తున్నారు. ఎనిమిది రాష్ట్రాలలో పోలీసు సిబ్బందిలో మహిళలకు 33 శాతం వాటా కేటాయించారు. 100 విశ్వవిద్యాలయాల్లో, 145 కళాశాలల్లో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వ భావాన్ని ప్రోత్సహించడానికి 'జెండర్ ఛాంపియన్' కార్యక్రమం ప్రారంభించారు. 'బేటీ బచావో-బేటీ పఢావో' పథకం అమలుకు ప్రధానమంత్రి మోదీ అత్యంత శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ పథకం వల్ల జనాభాలో స్త్రీ-పురుషుల నిష్పత్తి సవ్యంగా ఉండేలా చూడడం సాధ్యమవుతుంది.

ఎస్సీ/ఎస్టీలు, ఇతర వెనుకబడిన తరగతుల వారికి న్యాయం చేకూర్చడానికి శాసనాల్లో మార్పు తీసుకురావడంతో పాటు పరిపాలనా సబంధమైన చర్యలు తీసుకున్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అవసరమైనప్పుడు కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడడం లేదు. మన సామాజిక చరిత్ర కులం, మతం అనే చీలికలతో నిండిపోయింది. వీటిని వలస పాలకులు తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. దురదృష్టవశాత్తు మన ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ఈ విభజనలు నాటుకు పోయాయి. మొదట రాజకీయ అధికారాన్ని అనుభవించిన వర్గాలు ఈ విభజనను పెంచిపోషించారు. స్త్రీ-పురుష భేదం 'నిశ్శబ్ద చీలికకు' దారి తీసింది. సామాజిక, ఆర్థిక సాధికారికత నుంచి మహిళలను మినహాయించే పద్ధతిని అంతమొందించడానికి మోదీ లింగ సమానత్వ పథకాలను విస్తృత పరుస్తున్నారు. 'విభజించి పాలించడం' అన్న పదబంధం ఇప్పుడు 'సమైక్యమై సాధించు'గా మారింది. ఇదే మోదీ విధానం. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ




# పంచాయతీలకు పరోక్ష ఎన్నికలా..!?

• కృష్ణ చైతన్య

స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వెనుకడుగు వేస్తున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఇప్పుడు వాటిని పటిష్టపరిచే పేరుతో నిర్వీర్యం కావించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చేస్తున్న కసరత్తు పలు అనుమానాలకు దారితీస్తుంది. ఈ మొత్తం కసరత్తులో సర్పంచ్ పదవులకు పరోక్ష ఎన్నికలు జరపాలనే పాత పద్ధతికి తిరిగి జీవం పోసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో పరోక్ష ఎన్నికలు జరిపినప్పుడు సర్పంచ్‌లు కీలుబొమ్మ లుగా మారిపోవడం, సర్పంచ్ ఎన్నికల సమయంలో అపహరణలు, శిబిరాలు, దౌర్జన్యా లు జరగడం తెలిసిందే. అటువంటి పద్ధతి గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా మారిందని ప్రత్యక్ష ఎన్నికలను ప్రవేశపెట్టారు. అయితే ప్రత్యక్ష ఎన్నికలు జరిగితే గ్రామాలలో సర్పంచ్‌లు బలమైన నాయకులుగా ఎదగడం, గ్రామాలపై పట్టు సాధించడం కష్టంగా ఉండడంతో ఇప్పుడు పరోక్ష ఎన్నికలకు కేసీఆర్ సిద్ధపడుతున్నారు.

గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు అధికారాలు, బాధ్యతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 1992లో చేసిన 73వ రాజ్యాంగ సవరణను తెలుగు రాష్ట్రాలు అమలు చేయకపోవడంతో గ్రామ పంచాయతీలు బలహీనంగానే కొనసాగుతున్నాయి. పంచాయితీలకు అన్ని అధికారాలు ఇస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వాలు 25 ఏళ్ల నుండి చెబుతున్నప్పటికీ, అమలులోకి రావడం లేదు. కేసీఆర్ సైతం వాటి అమలు పట్ల ఆసక్తి చూపడం లేదు.

జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పంచాయతీ వ్యవస్థ పటిష్టత కోసం చేసిన సిఫార్సుల కంటే 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం పంచాయతీలకు సంక్రమించాల్సిన అధికారాలే ఎక్కువగా ఉన్నాయి. వాస్తవంగా కేంద్రం చేసిన చట్టం 1993 ఏప్రిల్ 24 నుండి అన్ని రాష్ట్రాల్లో అమల్లోకి రావాలి. ఇందుకోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా తెలుగు రాష్ట్రాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. 1993 తర్వాత ఇప్పటి వరకు పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టత కోసం కొన్ని జీఓలు జారీ చేసినప్పటికీ, అవి అమల్లోకి రాలేదు. రాజ్యాంగపరంగా పంచాయతీలకు ఈ అధికారాలన్నీ కట్టబెట్టాల్సి ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఏ ప్రభుత్వమూ ఆ దిశగా ముందడుగు వేయలేదు. మొత్తం అధికారాలను రాష్ట్ర స్థాయిలో కేంద్రీకృతం చేసుకొనే ప్రయత్నం చేస్తున్న కేసీఆర్ స్థానిక సంస్థలను ఆటబొమ్మ లుగా మారుస్తున్నారు.

గ్రామ పంచాయతీలకు నాలుగు రకాలుగా నిధులు లభిస్తాయి. పన్నుల రూపంలో ప్రజల నుండి వసూలు చేసే నిధులు, కేంద్రం సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా ఇచ్చే నిధులు, కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలు (జాతీయ ఉపాధి పథకం తరహా పథకాలు), రాష్ట్ర ఆర్థిక కమిషన్ చేసే సిఫార్సులకు అనుగుణంగా లభించాల్సిన నిధులు. ఈ నిధులతో పంచాయతీలు వేర్వేరు పనులు చేపట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం కేంద్రం నుండి నిధులు వస్తున్నాయే తప్ప, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఇవ్వడం లేదు. దాంతో గ్రామ పంచాయతీలు తీవ్రమైన నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. అభివృద్ధి పనులు ఏమీ చేయలేక సర్పంచ్‌లు ఆందోళనకు గురవుతున్నారు.


**గ్రామీణ ప్రాంతాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే పార్టీకి పరాజయం తప్పదని వెనుకడుగు వేస్తోంది. అందుకే పరోక్ష ఎన్నికల ద్వారా అధికార బలం, ధన బలం ప్రయోగించి ఎలాగైనా గెలుపొందే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.**


పంచాయతీ సంస్థల అవసరాలను పరిశీలించి, నిధులు ఏ రకంగా, ఎంత మేరకు ఇవ్వాలో పరిశీలించేందుకు స్టేట్ ఫైనాన్స్ కమిషన్ పరిశీలిస్తుంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటులో జాప్యం జరిగింది. ఇటీవలె జి.రాజేశంగౌడ్‌ను స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించారు. దాంతో పంచాయతీలకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన నిధుల పట్ల కేసీఆర్ నేరపూరిత నిర్లక్ష్యాన్ని ప్రదర్శి స్తున్నారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా కేసీఆర్ కుమారుడు కె.టి.రామారావు ఉన్నప్పటికీ పంచాయతీలను పటిష్ట పరుస్తానని ఆయన చేస్తున్న ప్రకటనలు, ఇస్తున్న హామీలు అమలుకు నోచుకోవడం లేదు. పంచాయితీలకు కేంద్రం ఇస్తున్న నిధులు తప్ప, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ మాత్రం లభించడం లేదు. దాంతో పంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయి. పంచాయతీలు వసూలు చేస్తున్న పన్నులు సిబ్బంది వేతనాలకూ సరిపోవడం లేదు. 14వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా గ్రామాలకు ఇవ్వాల్సిన నిధులను సైతం ఇప్పటివరకు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వడం లేదు.

రాష్ట్ర ప్రభుత్వం హరితహారం తదితర పథకాల కింద చేపడుతున్న కార్యక్రమాలన్నీ ఆయా శాఖల అధికారుల నేతృత్వంలోనే జరుగుతున్నాయి తప్ప, స్థానిక సంస్థల ప్రమేయం పెద్దగా ఉండటం లేదు. సర్పంచ్‌లకు గౌరవ వేతనం మాత్రం రాష్ట్రం ఇస్తోంది. రాజ్యాంగం నిబంధనల ప్రకారం పంచాయతీల కు విధులు, నిధులు కేటాయించడంతో పాటు సర్పంచ్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిగితే గాని గ్రామస్వరాజ్యం సాధ్యం కాదు.

పైగా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ మంత్రులు, శాసనసభ్యులే పెత్తనం చెలాయి స్తున్నారు. సర్పంచ్‌లు ప్రేక్షక పాత్ర వహించాల్సి వస్తోంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే పార్టీకి పరాజయం తప్పదని వెనుకడుగు వేస్తోంది. అందుకే పరోక్ష ఎన్నికల ద్వారా అధికార బలం, ధన బలం ప్రయోగించి ఎలాగైనా గెలుపొందే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.

పరోక్ష ఎన్నికలను తిరిగి తీసుకొస్తే గ్రామసీమలలో కక్షలు, కార్పణ్యాలు పెరిగి, అశాంతి నెలకొని, అభివృద్ధి కార్యక్రమాలకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం గ్రహించాలి. ఇటువంటి కీలక అంశంపై ప్రతిపక్షాలతో, పంచాయత్ రాజ్ సంస్థలకు చెందిన వారితో సమగ్రంగా చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా, రాజకీయ దురుద్దేశ్యాలతో ముందుకు పోవడం ప్రమాదకర సంకేతాలను ఇస్తోంది. ■




# తెలంగాణలో ఉనికి కోసం వామపక్షాల పాట్లు!

● ప్రవీణ్

తెలంగాణ సాయుధ పోరాటం నుంచీ వామపక్షాలు ఇక్కడ ఒక బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించేందుకు విఫల ప్రయత్నాలు చేస్తూనే వస్తున్నాయి. ఒకప్పుడు తెలుగుదేశం, కాంగ్రెస్... ఒకరి తరువాత ఒకరు వామపక్షాలతో పొత్తులు పెట్టుకోవడంతో ఆయా పార్టీల మద్దతుతో అంతోఇంతో సీట్లను గెలుచుకొంటూ వస్తుండేవి. దాంతో రాజకీయంగా కొంత ప్రభావం చూపేవి. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలివిడత ఉద్యమాలతో వామపక్షాలు తమ ప్రాధాన్యత పోగొట్టుకొంటూ వచ్చాయి. 2014 ఎన్నికలలో ఆ పార్టీలతో పొత్తు కోసం ఎవరూ ఆసక్తి ప్రదర్శించనే లేదు. దాంతో రెండు ప్రధాన వామపక్షాలు చేరి ఒక సీటును మినహా గెల్చుకోలేక పోయాయి. అనేకమంది పేరొందిన వామపక్ష నేతలు అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్లి పోయారు. అప్పటి నుండి తెలంగాణలో వామపక్షాలు తమ ఉనికి కోల్పోతూ ఉంది. వారు చేపట్టే ప్రజా ఉద్యమాలకు సైతం ప్రజల నుండి చెప్పుకోదగిన మద్దతు లభించడం లేదు.

2014 సార్వత్రిక ఎన్నికల్లో సీపీఎం భద్రాచలం, సీపీఐ దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించాయి. ఇల్లందులో వరుసగా గెలుస్తూ వచ్చిన న్యూ డెమొక్రసీ ఓటమి పాలుకాగా, నర్సంపేట నియోజకవర్గంలో మూలాలున్న ఎంసీపీఐ కూడా ప్రాభవాన్ని కోల్పోయింది. గెలిచినా ఇద్దరు వామపక్ష ఎమ్మెల్యేలలో దేవరకొండ ఎమ్మెల్యే కూడా అధికార పక్షంలో చేరడంతో ఇప్పుడు శాసనసభలో కేవలం ఒక్కరు మాత్రమే వామపక్షాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

కాంగ్రెస్‌తో చేతులు కలిపినా సింగరేణి కార్మిక సంఘ ఎన్నికలలో వామపక్షాలు తమ ఉనికిని నిలబెట్టుకోలేక పోయాయి. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ పడి ఒంటరిగా గెలిచేంత శక్తి లేక పొత్తుల కోసం వామపక్షాలు ఆరాటపడుతున్నాయి. అయితే ఉన్న రెండు ప్రధాన వామపక్షాల మధ్య సైతం సయోధ్య కుదరక పోవడం, కనీసం ప్రజా ఉద్యమాలలోనూ కలసి పనిచేయలేక పోవడంతో బలమైన వామపక్ష ఉద్యమ నిర్మాణం సాధ్యపడటం లేదు.

ఈ నేపథ్యంలో రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి చిన్న చితకా గ్రూప్‌లను ఒక వేదిక మీదకు తీసుకొచ్చే ప్రయత్నాలను సీపీఎం మొదలుబెట్టింది. రాష్ట్రంలో 28 పార్టీలు, ప్రజాసంఘాలతో కలసి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) పేరిట రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక ఏర్పాటైనట్లు ప్రకటించారు. జనవరి 25న తొలి బహిరంగసభ జరిపి ఈ కూటమిని లాంఛనంగా ప్రారంభిస్తున్నారు. అయితే ఈ కూటమిలో సీపీఐగాని, న్యూ డెమొక్రసీ గాని చేరక పోవడంతో వామపక్షాలు అన్ని ఉమ్మడిగా కదిలే అవకాశాలు కనిపించడం లేదు.

టీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లను మినహాయించి ఇతర పార్టీలను కలుపుకొని ఒక రాజకీయ వేదిక ఏర్పాటు కోసం సీపీఎం కొంతకాలంగా ప్రయత్నం చేస్తోంది. ముందు కాంగ్రెస్, టీడీపీలను కూడా కలుపుకొని బీహార్ తరహాలో 'మహాకూటమి' ఏర్పాటుకు ప్రయత్నం చేసింది. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో టీడీపీ ఇక కాంగ్రెస్‌తో చేతులు కలిపే అవకాశం లేకుండా పోయింది. కాంగ్రెస్ సైతం వామపక్షాల పట్ల అంతగా ఆసక్తి చూపుతున్నట్లు కనిపించడం లేదు. జాతీయస్థాయిలోనే కలసి పనిచేయడం పట్ల సీపీఐ, సీపీఎంల మధ్య అవగాహన కుదరడం లేదు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చేపట్టిన మహాజన పాదయాత్ర సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం అని చెప్పినప్పటికీ రాజకీయంగా తెలంగాణలో పెద్దగా ప్రభావం చూపలేక పోయింది. పార్టీ కార్యకర్తలను మినహా జనసామాన్యంలో చెప్పుకోదగిన ఆదరణ పొందలేక పోయింది. వివిధ ప్రజా సంఘాలను ఏకం చేసే పేరుతో తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక(టి-మాస్)కు రూపం ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో టి-మాస్ ఫోరాలు ఏర్పాటయ్యాయి. ఈ వేదికను ఎన్నికల రాజకీయాల వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఎన్నికల రాజకీయాలకు వెళ్లాలనుకునే వారిని కూడగట్టడం ద్వారా రాష్ట్రంలో ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచించారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ తెలంగాణలో మొత్తం 119 సీట్లకు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఉమ్మడి ఎన్నికల గుర్తుపై పోటీ చేసే విషయంలో ఇంకా స్పష్టత లేదు. మరోవంక




నిరుద్యోగుల సమస్య పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ధర్మపురిలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపట్టిన బిజేవైఎం నేతలు అంజన్న, మారం జలంధర్ రెడ్డి, మధుకర్, వైకుంఠం, పి.శ్రీనివాస్ తదితరులు



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. - గాంధీ

మరో ప్రత్యేకమైన రాజకీయ కూటమి ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నట్లు సీపీఐ ప్రకటించింది. ఇంకోవైపు టీజేఏసీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కోదండరాం మరో రాజకీయ కూటమి ఏర్పాటు కోసం సన్నాహాలు చేస్తున్నారు. వీరు కూడా మొత్తం అన్ని సీట్లకు పోటీ చేసే ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తుంది.

ప్రస్తుతం వినవస్తున్న వివిధ రకాల రాజకీయ కూటములన్నీ తెలంగాణలో వేగంగా కోల్పోతున్న తమ రాజకీయ ఉనికిని 2019 ఎన్నికల నాటికి నిలబెట్టుకోవడం కోసం చేస్తున్న విఫల ప్రయత్నాలుగానే కనిపిస్తున్నాయి. వారెవ్వరికి ఉమ్మడిగా నిర్దిష్టమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక విధానాలు అంటూ ఏమీ లేవు. వామపక్షాలు బిజెపి వ్యతిరేకత ఆయుధంగా వ్యవహరిస్తూ ఉండగా, కోదండరాం టీఆర్ఎస్ వ్యతిరేకతపైనే ఆధార పడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కోదండరాం గాని, వామపక్షాలు గాని చేపడుతున్న పలు ప్రజా ఉద్యమాలు మీడియా దృష్టి ఆకట్టుకోవడం వరకే పరిమితం అవుతున్నాయి. ప్రజలలో చెప్పుకోదగిన ప్రభావం చూపలేక పోతున్నాయి. ముఖ్యంగా జిల్లాల్లో, గ్రామీణ ప్రాంతాలలో చెప్పుకోదగిన బలాన్ని కూడదీసుకోలేక పోతున్నారు. వీరి కార్యక్రమాలు ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లలో చీలిక తీసుకురావడం ద్వారా టీఆర్ఎస్‌కు ప్రయోజనం కలిగించడం కోసమే ఎక్కువగా ఉపయోగ పడే అవకాశం ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

బహుజన లెఫ్ట్ ఫ్రంట్‌ను ఉన్న పార్టీనో ముఖ్యమంత్రినో గద్దె దించేసి కొత్త పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ఏర్పాటు చేయడం లేదని ఫ్రంట్ అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాశ్ స్పష్టం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో బిజెపి బలీయమైన శక్తిగా ఆవిర్భవించడంతో పాటు 2019 ఎన్నికలలో అధికారాన్ని కైవసం చేసుకొనే లక్ష్యంగా ఉధృతంగా ప్రజలను సమీకరించే ప్రయత్నాలలో ఉన్న తరుణంలో ఇటువంటి కూటములు ఏర్పాటు జరుగుతూ ఉండటం గమనార్హం.

ఈ కూటములు టీఆర్ఎస్‌ను గద్దె దించి, అధికారంలోకి వచ్చే లక్ష్యంలో కాకుండా బిజెపి బలమైన రాజకీయ శక్తిగా ఆవిర్భవించడాన్ని అడ్డుకోవడం పైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు వారి పోకడలు వెల్లడిస్తున్నాయి.

కాంగ్రెస్‌తో అసలు పొత్తు పెట్టుకోరాదని నిర్ణయించిన సీపీఎం ఆ తర్వాత పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో పొత్తు పెట్టుకొంది. ఎందుకు పెట్టుకున్నారని పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో నిలదీస్తే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా బిజెపి ఎదగకుండా నిరోధించడం కోసమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెప్పుకొచ్చారు. అంటే పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్, సీపీఎం ఎవరికి వారుగా పోటీ చేసి ఉంటే, రెండు పార్టీలు ఉనికి కోల్పోయి, బిజెపి ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించి ఉండేదని అర్థం అవుతుంది. ఇప్పుడు జరుగుతున్న ప్రతి ఉపఎన్నికలో ఆ రాష్ట్రంలో బిజెపి ఓట్లు నాలుగైదు రెట్లు పెరుగుతూ ఉండగా, సీపీఎం, కాంగ్రెస్ ఓట్లు సగానికి పైగా పడిపోతూ వస్తున్నాయి. తెలంగాణలోనూ అటువంటి వ్యూహాన్నే సీపీఎం అనుసరిస్తుందా అనే అనుమానం కలుగుతోంది. ■



తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ ఢిల్లీలోని పలువురు కేంద్రమంత్రులను కలిశారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, పట్టణాభివృద్ధి గృహనిర్మాణ శాఖ మంత్రి హరిసింగ్ పూరి, ఇంధన వనరుల శాఖ మంత్రి ఆర్.కె.సింగ్, పర్యాటక శాఖ మంత్రి అల్ఫోన్స్ కన్నంతానమ్‌లను విడివిడిగా కలిసి రాష్ట్ర అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.

# టీఆర్ఎస్‌ది ప్రచారమే.. అభివృద్ధి ఎక్కడా..?

టీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ అంటూ ప్రచారం చేసుకోవడం తప్ప వాస్తవానికి ఎలాంటి అభివృద్ధీ లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు విమర్శించారు. జనవరి 8న మురళీధర్ రావు మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్‌లోని పర్వత నగర్, వివేకానంద నగర్‌లో 'బస్తీబాట' నిర్వహించారు. ఇందులో భాగంగా బిజెపి నాయకులతో కలిసి ఆయన బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వారికి అందుతున్నవా.. లేదా అని ఆరా తీశారు.



ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీధర్ రావు మాట్లాడుతూ... టీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు గుప్పించడమే కానీ అవి అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. తామేదో చేసుకున్నట్టు ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. మాటలతో పొద్దుపుచ్చుతోన్న కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు మాట్లాడుతూ బిజెపి మద్దతుతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే టీఆర్ఎస్‌లో చేరి అభివృద్ధి చేయకుండా శిలాఫలకాల స్థాపనకే పరిమితమయ్యారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్ గౌడ్, రాంగోపాల్ సింగ్, ఎస్. దామోదర్, శ్రీధర్, శ్రీకర్‌రావు, సరేందర్ రెడ్డి, నటరాజ్ గౌడ్, రామకృష్ణ, నగేశ్, కల్పన, సందీప్, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.■

# ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపి గెలుపు

ఎంపీటీసీ ఉప ఎన్నికల్లో బిజెపి సత్తా చాటింది. అధికార టీఆర్ఎస్‌కు చెక్ పెడుతూ గంగాధర, మద్నూరు ఎంపీటీసీల్లో బిజెపి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధరలో పెరిక శ్రవణ్ 1256 ఓట్ల మెజారిటీతో అద్భుత విజయం సాధించారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూరులో కర్రెవార్ రాములు 414 ఓట్ల మెజారిటీ గెలుపొందారు.



టీఆర్ఎస్ అధికార దుర్వినియోగం, ప్రలోభాలను ఎదురించి ప్రజల మద్దతుతో పెరిక శ్రవణ్, కర్రెవార్ రాములు విజయాలు సాధించారు. విజేతలకు రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ శుభాభినందనలు తెలిపారు. జనవరి 13న రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో తెలంగాణలోనూ బిజెపి అధికారం లోకి రావడానికి ఈ గెలుపు నాంది పలుకుతోందని వ్యాఖ్యానించారు. ■

# దేశాభివృద్ధిలో ప్రవాసుల భాగస్వామ్యం ప్రశంసనీయం

దేశాభివృద్ధిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం ప్రశంసనీయమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. నీతిఆయోగ్ రూపొందించిన "యాక్షన్ అజెండా టిల్ 2020"లో ఎన్ఆర్ఐలకు ముఖ్య స్థానం ఉందని తెలిపారు. జనవరి 9న ఢిల్లీలో జరిగిన భారత సంతతి పార్లమెంటేరియన్ల సదస్సులో మోదీ ప్రసంగించారు.




కొన్ని వందల సంవత్సరాలుగా అనేక మంది ఈ దేశాన్ని వదలిపెట్టి వెళ్లినప్పటికీ భారతదేశం వారి అంతరంగాలలో, హృదయాలలో సుస్థిర స్థానాన్ని పదిల పరచుకొందని ప్రధాని అన్నారు. ప్రవాసులు భారతీయతను లోలోపల సజీవంగా ఉంచుకొంటూనే, ఆయా దేశాల వేషభాషలను, ఆహార్యాన్ని కూడా ఇముడ్చుకొన్నారని తెలిపారు.

భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు ఐర్లండ్, మారిషస్, పోర్చుగల్ ప్రధానులుగా ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. భారతదేశం ఆశలు, ఆకాంక్షలు గతంలో ఎన్నడూ లేనంత ఉన్నత స్థాయికి చేరుకొన్నాయని పేర్కొన్నారు. ఎక్కడ నివసిస్తున్నా ప్రవాసులు భారతదేశ శాశ్వత రాయబారులని తెలిపారు. విదేశాలకు వెళ్ళినప్పుడల్లా వారిని కలుసుకొనే ప్రయత్నం చేస్తుంటానని వివరించారు.■



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు పూలే




# టీఆర్ఎస్ పాలనలో దళితుల అణిచివేత

తెలంగాణలో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే శక్తి ఎస్సీ, ఎస్టీలకు ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ స్పష్టం చేశారు. సిరిసిల్లా రాజన్న జిల్లా వేములవాడలో జనవరి 6న జరిగిన ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమంలో దళితులు కీలకపాత్ర పోషించారని, కానీ రాష్ట్రం ఏర్పడ్డాక దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో దళితులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయన్నారు.

రాష్ట్రం ఏర్పడితే తొలి ముఖ్యమంత్రి దళితుడే అన్న కేసీఆర్.. చివరికి తానే సీఎం అయ్యి... దళితులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. దళితుడైన రాజయ్యను ఉపముఖ్యమంత్రి చేసి.. రాత్రికి రాత్రే ఆయనను పదవి నుంచి తొలగించి యావత్ దళిత జాతిని అవమానపరిచారన్నారు. రాజయ్యను డిప్యూటీ సీఎం పదవి నుంచి ఎందుకు తొలగించారో ఇప్పటికీ సమాధానం చెప్పలేకపోయారన్నారు. దళితులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాని వాపోయారు. మూడున్నరేళ్లుగా టీఆర్ఎస్ పాలనలో దళితుల తీవ్ర అణచివేత కొనసాగుతుందన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం తెచ్చినా... దాన్ని సరైన రీతిలో ఉపయోగించడం లేదన్నారు.



ఐదేళ్లలో ఎస్సీల సంక్షేమం కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తామన్న కేసీఆర్... అందులో సగం కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం అవుతున్నా కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి హామీ ఇంతవరకు అమలు కాలేదని విమర్శించారు. నేరేళ్లలో ఇసుక మాఫియా వల్ల గ్రామస్తులు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని ప్రశ్నించిన యువకులపై పోలీసులచే దౌర్జన్యాలు చేయించిన ఘనత ఈ టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని డాక్టర్ లక్ష్మణ్ దుయ్యబట్టారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తున్న మందకృష్ణ మాదిగను రెండు సార్లు అరెస్ట్ చేయడం అమానుషమని, ఇది టీఆర్ఎస్ నిరంకుశ పాలనకు పరాకాష్ట అని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టు చేస్తున్న ఈ ప్రభుత్వ నిర్వాకంతో తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీలలో వైషమ్యాలు సృష్టించి ఈ ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. కులాల కుమ్ములాటలు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే పార్టీలకు బుద్ధి చెప్పేందుకు దళితులంతా ఏకం కావాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ పిలుపునిచ్చారు.

నరేంద్రమోదీ ప్రభుత్వం స్టాండప్ ఇండియా పథకంలో భాగంగా చదువుకున్న ఎస్సీ, ఎస్టీ మహిళలు సొంతంగా పరిశ్రమల్ని స్థాపించేలా ప్రోత్సహిస్తోందన్నారు. మూడున్నరేళ్లలో 48వేల మందికి పైగా ప్రయోజనం పొందారని తెలిపారు. పేదల సంక్షేమం కోసం పాటు పడుతున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందన్నారు.

రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మేథోసంపత్తికి భయపడిన కాంగ్రెస్ ఆయన్ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిందని మండిపడ్డారు. జనతా పార్టీ హయాంలో అంబేద్కర్‌కు భారతరత్న అవార్డు ఇచ్చారని, అలాగే మోదీ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక

ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. - బార్కం

# బిజెపిలోకి మైనారిటీలు



బిజెపిలో చేరికలు కొనసాగుతున్నాయి. జనవరి 10న హైదరాబాద్ ముషీరాబాద్‌కు చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ కలీం, అతని అనుచరులు పార్టీలో చేరారు. రాంనగర్ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అవినీతిరహిత పారదర్శక పాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.■

# లక్ష్మన్‌కు పట్టం కట్టిన నెటిజన్లు



తెలంగాణ కబుర్లు నిర్వహించిన 2017 టాప్ ఎమ్మెల్యే ఆన్‌లైన్ సర్వేలో నెటిజన్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్‌కు పట్టం కట్టారు. ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన లక్ష్మన్ గ్రేటర్ హైదరాబాద్‌లో నెంబర్ 1 ఎమ్మెల్యేగా అగ్రతాంబూలం అందుకోగా... తెలంగాణలో రెండో స్థానంలో నిలిచారు. 12 రోజులు సాగిన ఈ ఆన్‌లైన్ సర్వేలో డా॥ లక్ష్మన్‌కు 6915 ఓట్లు దక్కాయి.■

# మోదీ పథకంతో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు



2022 నాటికి దేశంలో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల సాకారం చేసే దిశగా మోదీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ప్రధానమంత్రి అవాస్ యోజన లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా పేదల సొంతింటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పథకం కిందనే తెలంగాణలోనూ పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ డివిజన్‌లోని టి.అంజయ్య నగర్, కవాడీగూడ డివిజన్‌లోని ఎల్బీనగర్‌లో పేదల కోసం డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. లక్ష్మన్ చొరవతో ముషీరాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా 325 అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించారు.■

పంచతీర్థ కార్యక్రమం జాతీ యావత్తు గర్వించదగినదని అన్నారు. ఈ పంచతీర్థ కార్యక్రమంలో భాగంగా రూ.185 కోట్ల వ్యయంతో ఢిల్లీలోని జనపథ్‌లో డా॥ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రూ.95 కోట్ల వ్యయంతో ఢిల్లీలోని 26 అలీపూర్‌లో చేపట్టిన డా॥ బీ.ఆర్.అంబేద్కర్ నేషనల్ మెమోరియల్ ఇప్పటికే పూర్తికావొచ్చిందని, మధ్యప్రదేశ్‌లోని మవులో అంబేద్కర్ జన్మభూమి, లండన్ మెమోరియల్, నాగ్‌పూర్ దీక్షభూమి వంటి కార్యక్రమాలు చూస్తే అంబేద్కర్‌కు మోదీ ప్రభుత్వం ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో తెలుస్తుందని అన్నారు.

ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, పేదలు ఇలా అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా సామాజిక తెలంగాణ సాధించే వరకు దళితులు సంఘటితంగా పోరాడాలని డాక్టర్ లక్ష్మన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 31 ఎస్సీ, ఎస్టీ నియోజక వర్గాల్లో బిజెపి ప్రత్యేక దృష్టి పెట్టిందని, జనవరి చివరి వారం నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు దళిత అదాలత్‌లు నిర్వహిస్తామని డాక్టర్ లక్ష్మన్ తెలిపారు. అభివృద్ధి ఎజెండాతో పోరుబాట పట్టాల్సిన అవసరం ఉందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపిని బలోపేతం చేసి 2019 ఎన్నికల్లో అధికారం చేపట్టేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ లక్ష్మన్ పిలుపునిచ్చారు.

ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, దళిత మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి రాము, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఎస్సీ మోర్చా నేతలు బంగారు శృతి, రజనీ రెడ్డి తదితర దళిత మోర్చా నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**







నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. – ఆచార్య చాణక్యుడు

వర్తమానం

# నెతన్యాహు పర్యటన:
# భారత్ దౌత్య సాఫల్యానికి నిలువెత్తు నిదర్శనం

• రాకా



మారుతున్న అంతర్జాతీయ దౌత్య రాజకీయాలకు రెండు కొలబద్దలున్నాయి. ఒకటి భారత-పాకిస్థాన్. రెండోది ఇజ్రాయిల్ - పాలెస్తినా. భారత్‌కి వచ్చిన ప్రతి దేశాధినేత తప్పనిసరిగా పాకిస్థాన్ వెళ్లేవారు. భారత్‌లో ఒక మాట, పాకిస్థాన్‌లో ఇంకొక మాట మాట్లాడి వెళ్లేవారు. రెండింటికీ ఉపదేశాలు చేసి వెళ్లేవారు. ఇదే ఇజ్రాయిల్-పాలెస్తీనా విషయంలోనూ జరిగేది. ఇప్పుడు భారత్ ప్రభావం ఎంత పెరిగిందంటే భారత్‌ను కేవలం పాకిస్థాన్‌తో లంకె పెట్టి చూడటాన్ని ప్రపంచం మానేసింది. ఒక్క చైనా తప్ప మరే దేశమూ ఈ పనిని చేయడం లేదు. భారత్‌తో వ్యవహారానికి భారతదేశమే ఇప్పుడు ప్రాతిపదిక!

ఇదే పరిస్థితి ఇజ్రాయిల్ పాలెస్తీనాల విషయంలోనూ ఉండేది. అరబ్ దేశాలతో, ఇజ్రాయిల్‌తో సంబంధాలు భారతదేశానికి తొలి నుంచీ సవాలే. కరవమంటే కప్పకి కోపం, విడవమంటే పాముకి కోపం అన్నట్లు ఇజ్రాయిల్ వైపు స్నేహహస్తం చాస్తే అరబ్ దేశాలు, ముఖ్యంగా పాలెస్తినాకు కోపం వస్తుందన్న కారణంతో దశాబ్దాలుగా మనం ఇజ్రాయిల్‌ను




పక్కన పెడుతూ వచ్చాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పరిస్థితిని మార్చారు.

అరబ్ దేశాలతో మైత్రిని కొనసాగిస్తూనే, ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలను పెంచడం ఆయన సాధించిన అత్యంత ఆశ్చర్యకరమైన దౌత్య విజయాల్లో ఒకటి. ఇరువురితో మైత్రిని కొనసాగిస్తూ, భారత ప్రయోజనాలను పరిరక్షించుకుంటూ, దౌత్య వ్యవహారం నడపటం ప్రధాని నరేంద్ర మోదీ చాతుర్యానికి నిదర్శనం. ఒక్క పాకిస్థాన్ తప్ప ప్రపంచంలోని ఏ ముస్లిం దేశమూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పర్యటనను విమర్శించకపోవడం మోదీ సాధించిన విజయం. అరబ్ దేశాలు దీనిని పట్టించుకోకపోవడం ఒక విజయమైతే పాకిస్థాన్ పట్టించుకుని, భోరుభోరున విలపించడం అసలు విజయం.

మోదీ ఇజ్రాయిల్ పర్యటన చేసినప్పుడు అందరిలాగా ఆయన వెనువెంటనే పాలెస్తీనాకి పరుగులు పెట్టలేదు. ఈ రెండింటిని వేరు చేసి చూడటం ఆయన సాధించిన ఘన విజయం. రెండు దేశాల మెప్పునీ పొందటం కూడా చిన్న విషయమేం కాదు. 2014 నుంచి సౌదీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఈజిప్టు, టర్కీలలో పర్యటించారు. జోర్డన్, పాలెస్తీనా దేశాధ్యక్షులు

భారత్‌లో పర్యటించారు. ఉపరాష్ట్రపతి మొరాకో, ట్యునిషియా, అల్జీరియాలో పర్యటించారు. మన విదేశాంగ శాఖ మంత్రులు సుష్మా స్వరాజ్, ఎంజె అక్బర్‌లు ముస్లిం దేశాలన్నిటిలోనూ పర్యటించి వచ్చారు. ఆ తరువాత మోదీ ఇజ్రాయిల్‌లో పర్యటించినప్పుడు పాలెస్తీనా వివాదాన్ని పక్కనబెట్టి నేరుగా ఇజ్రాయిల్‌తో దేశ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా ఆయన వ్యవహారం నడిపారు. దాని కొనసాగింపే బెంజమిన్ నెతన్యాహు ఆరు రోజుల భారత పర్యటన.

ఈ పర్యటన భారతదేశం ఐరాసలో జెరూసలేం విషయంలో ఇజ్రాయిల్‌కి వ్యతిరేకంగా ఓటు వేసిన నేపథ్యంలో జరిగింది. కానీ దాని ఛాయలు కూడా ఈ పర్యటనలో కనిపించకపోవడం భారత్ సఫల దౌత్యనీతికి నిదర్శనం. జనవరి 14 నుంచి 19 వరకూ నెతన్యాహు భారత్‌లో పర్యటించారు. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష దౌత్య సంబంధాలు నెలకొల్పుకొని పాతికేళ్లయిన నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. వాజ్‌పేయి హయాంలో 2003లో ఏరియల్ షరోన్ పర్యటన తరువాత ఇజ్రాయిల్ ప్రధాని భారత్‌కి రావడం ఇదే ప్రథమం.

నూట ముప్పై మంది వ్యాపార ప్రతినిధులతో కలిసి నెతన్యాహు భారత్‌లో పర్యటించారు. ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి మోదీ స్వయంగా నెతన్యాహును ఆహ్వానించడం, గుజరాత్‌లో రోడ్ షో నిర్వహించడం, కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం వారిరువురి వ్యక్తిగత మైత్రికి అద్దం పడుతోంది. దౌత్యనీతిలో నేతల వ్యక్తిగత మైత్రికి కూడా ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. మోదీ తన వ్యక్తిగత వ్యవహార శైలితో కూడా ప్రపంచ దేశాధినేతల హృదయాలను చూరగొంటున్నారు. దానికి తోడు అంతర్జాతీయంగా భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, దౌత్యపరమైన విజయాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నాయి. ప్రపంచం ఈనాడు భారత్‌ను కొత్త దృక్పథంతో చూసేలా చేస్తున్నారు. ఇజ్రాయిల్ ప్రధాని పర్యటనలో ఇది ప్రస్ఫుటంగా కనిపించింది. ఉగ్రవాదంపై ఇరు దేశాధినేతల అభిప్రాయాలు, పాక్ నేలపై నుంచి ముంబాయిపై 2008లో జరిగిన దాడిని ఇరు దేశాధినేతలు స్మరించుకోవడం, ముంబాయి



దాడుల్లో బతికి బయటపడ్డ యూదు బాలుడు మోషెను నెతన్యాహు తన వెంట తీసుకురావడం అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని ఎగుమతి చేస్తున్న పాకిస్థాన్‌కు చెంపపెట్టు వంటిది. అందుకే ఈ యాత్రపై అందరికన్నా ఎక్కువగా స్పందించింది పాకిస్థానే!!

చమురు సహజవాయువులు, సైన్సు, టెక్నాలజీ, విమానాశ్రయాల్లో భారత ఇజ్రాయిలీల రాకపోకల సౌలభ్యం పెంపు, సినిమా రంగంలో సహకారం, సైబర్ సెక్యూరిటీ, సంప్రదాయేతర ఇంధన రంగం, వ్యవసాయం, నీటి సరఫరా, టూరిజం వంటి రంగాల్లో ఇరు దేశాలూ పలు వాణిజ్య సహకార ఒప్పందాలు చేసుకున్నాయి.

రాబోయే నాలుగేళ్ల లో 68.6 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఇజ్రాయిల్ సిద్ధమైంది. ఇరు దేశాల మధ్య మైత్రి రాబోయే రోజుల్లో మరింత సుదృఢం అవుతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు. మోదీ, సుష్మాజీల నాయకత్వంలో కొత్త పుంతలు తొక్కుతున్న మన విదేశాంగ విధానం భారత్‌ను ప్రపంచంలో ఒక కీలక శక్తిగా నిలబెడుతుందనడంలో ఎలాంటి అనుమానాలూ అక్కర్లేదు. ■




మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన స్థానిక యువనాయకులు శంకర్, సబ్బారావు, ఉదయ్ నాయక్



కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్‌స్పియర్